



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | గుంటూరు | సంచిక : 266 | బుధవారం 18 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## ప్రసూతి సెలవు ఎప్పుడైనా తీసుకోవచ్చు

-- దత్తత తీసుకునే బిడ్డ వయసు ప్రామాణికం కాదు!

-- సుప్రీంకోర్టు స్పష్టీకరణ

-- సామాజిక భద్రత కోడ్‌లోని సెక్షన్ 60 (4) కొట్టివేత

2లో

## ఎనిమిది మంది ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేత

– ప్రతిపక్షాలకూ సమాన అవకాశాలు ఇవ్వాలి : కాంగ్రెస్ చీఫ్ విప్, ఎంపీ సురేశ్ జన్

- విశ్వాస్ బిల్లును ఉపసంహరించుకున్న కేంద్రం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:



లోక్‌సభలో ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేశారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. మూజువాణి ఓటుతో ఎంపీలపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తేశారు. మంగళవారం కాంగ్రెస్ చీఫ్ విప్ కె.సురేశ్ మాట్లాడుతూ ఎంపీలపై నిషేధాన్ని ఎత్తివేయాలని స్పీకర్‌ను కోరారు. ఎంపీ సురేశ్


- మిగతా 2లో..

## కేసీ వేణుగోపాల్‌తో సీఎం భేటీ

- కేరళ ఎన్నికలపై చర్చ

హైదరాబాద్- సూర్య వాస్తవం:

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో కలిసి హస్తినకు బయల్దేరి వెళ్లిన ఆయన... కేరళ అసెంబ్లీ ఎన్నికల గురించి కేసీతో సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఇందిరా భవన్‌లో వీరు భేటీ అయ్యారు. ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన వేం నరేందర్‌రెడ్డి కూడా సీఎం వెంట ఉన్నారు. తనకు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు వేం నరేందర్‌రెడ్డి.. వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సీఎం, కేసీ...ఏకాంతంగా మాట్లాడుకున్నట్టు తెలిసింది. ఏఐసీసీ అధ్యక్షుడు



మల్లికార్జున ఖర్గేతో కూడా సీఎం బృందం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యింది. వర్తమాన రాజకీయ పరిస్థితులు, రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారు

- మిగతా 2లో..

# ఏపీ ప్రజలు ఆందోళన చెందవద్దు

## - అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ వచ్చింది: సీఎం చంద్రబాబు

అమరావతి - సూర్య వాస్తవం:



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఊరటనిచ్చే వార్త చెప్పారు. రాష్ట్రానికి అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ అందుబాటులోకి వచ్చిందని, గ్యాస్ నిల్వలపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరా, పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ వంటి కీలక అంశాలపై ఆయన ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 15 రోజులకు సరిపడా 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ నిల్వలు ఉండగా, తాజాగా విశాఖలో అదనపు స్టాక్ చేరడంతో సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని సీఎం భరోసా ఇచ్చారు. ఈకేవైసీ, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయాన్ని ప్రస్తుతం ఉన్న దానికంటే తగ్గించి, కేవలం 1.5

- మిగతా 2లో..

# మాటల యుద్ధం

- అధికార, ప్రతిపక్షపార్టీల వాదనలతో హీటెక్కిన అసెంబ్లీ
- కాంగ్రెస్ ఎన్నికల హామీలపై ప్రశ్నించిన కేటీఆర్
- తిప్పికొట్టిన అధికారపక్షం
- సభను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ మంత్రుల ఆగ్రహం
- బ్యాంకు లింకేజితో కలిపి రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణమిచ్చాం: భట్టి
- వడ్డీలేని రుణాలు ఇచ్చినట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తా.. లేకుంటే భట్టి చేయాలి : కేటీఆర్
- రూ. 56 వేల కోట్ల ఒప్పందాలు చేసుకున్నాం : మంత్రి శ్రీధర్‌బాబు
- మహిళలంటే ఎందుకంత చులకన? : మంత్రి సీతక్క
- స్పీకర్ అందరి హక్కులనూ కాపాడాలి : తలసాని
- గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో గరంగరం



హైదరాబాద్ - సూర్య వాస్తవం:

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం సాగింది. ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ సభ్యులు అధికార పక్షం తప్పులను ఎత్తిచూపితే, బీఆర్‌ఎస్ వైఫల్యాలను అధికార పక్షం ఎండగట్టింది. మంగళవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. కాంగ్రెస్ సభ్యులు బాలూనాయక్ తీర్మానాన్ని ప్రతిపాదించగా, విప్ ఆది శ్రీనివాస్ బలపర్చారు. వారిద్దరూ తీర్మానంపై మాట్లాడారు. చర్చలో భాగంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కే తారకరామారావు (కేటీఆర్) కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను చదువుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. ఆరుగ్యారంటీల అమలుపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఎవరి వాదనలు వారు వినిపించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఊదరగొట్టిందంటూ కేటీఆర్ చేసిన విమర్శలపై మంత్రి సీతక్క

- మిగతా 2లో..

## ఎవరికీ మేలు చేయని ప్రభుత్వం

- కార్యకర్తల సమావేశంలో మాజీ సిఎం వైఎస్ జగన్

- రాష్ట్రంలో డ్రగ్స్‌తో పట్టుబడిన తొలి ఎంపి పుట్టా మహేష్



2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

## - మంత్రి లోకేశ్

అమరావతి - సూర్య వాస్తవం:




రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడ మే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని, ఒప్పందాలకే పరిమితం కాకుండా పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చేలా కృషి చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని మయూరి టెక్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ) నూతన కార్యాలయాన్ని ఆయన ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం ఏపీఈడీబీ అధికారులతో సమావేశమైన లోకేశ్, ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. "యువగళం పాదయాత్రలో యువతకు 20 లక్షల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాను. జీడీ నెల్లూరులో

- మిగతా 2లో..




## ఈవీఎంలు మార్చేశారని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా... ఇప్పుడు మద్దత్వివండి!

- ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్

అమరావతి - సూర్య వాస్తవం:

ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలపై జగన్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్‌పై 'ఇండియా' కూటమి ప్రతిపాదించిన అభిశంసన తీర్మానానికి మద్దతు ఇవ్వాలని

- మిగతా 2లో..

# ప్రసూతి సెలవు ఎప్పుడైనా తీసుకోవచ్చు

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం:**

మూడు మాసాల్లోపు వయస్సు కలిగిన శిశువును చట్టపరంగా దత్తత తీసుకుంటే ఆ మహిళ ప్రసూతి శలవుకు అర్హురాలని పేర్కొంటున్న చట్ట నిబంధనను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. పునరుత్పత్తి స్వయం ప్రతిపత్తిలో భాగమే దత్తత అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. దత్తత తీసుకునే బిడ్డ వయసుతో నిమిత్తం లేకుండా ఆ దత్తత తల్లి 12 వారాల పాటు ప్రసూతి శలవుకు అర్హురాలు అని జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది. 2020 నాటి సామాజిక భద్రతా కోడ్‌లో సెక్షన్ 60(4) ఇప్పటివరకు ప్రసూతి శలవు తీసుకోవడానికి బిడ్డకు మూడు మాసాలు అనే వయో పరిమితిని విధించిందని, కానీ ఇది రాజ్యాంగంలోని 14, 21 అధికరణలను ఉల్లంఘిస్తోందని బెంచ్ పేర్కొంది. అలాగే పితృత్వ శలవును సామాజిక భద్రతా ప్రయోజనంగా గుర్తించే నిబంధనను తీసుకురావాలని కూడా కేంద్రాన్ని సుప్రీం కోరింది. సామాజిక భద్రతా కోడ్‌లోని సెక్షన్ 60 (4)ను సవాలు చేస్తూ న్యాయవాది హంసానందిని నందూరి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ఈ తీర్పు వెలువరించింది.

# ఎనిమిది మంది ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేత

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపాదనకు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పీ) నేత ధర్మేంద్ర యాదవ్ మద్దతు ఇచ్చారు. ట్రెజరీ బెంచ్‌లు కూడా హుందాగా వ్యవహరించాలని ధర్మేంద్ర యాదవ్ అన్నారు. సభా వ్యవహారాలను సజావుగా నడిపేందుకు లక్ష్మణ రేఖ గీయాల్సి వస్తుందని మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. సభా వ్యవహారాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని, ప్రతిపక్షాలకు కూడా సమాన అవకాశం ఇవ్వాలని సురేశ్ కోరారు. అయితే ఆ సమయంలో స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ ప్లకార్డులను ప్రదర్శించరాదని, కృత్రిమ మేధ (ఏఐ) జనరేటెడ్ ఫొటోలను వాడవద్దని సభ్యులను బిర్లా కోరారు. ఎనిమిది మందిపై సస్పెన్షన్ రద్దు తీర్మానాన్ని సభ ఆమోదించింది. సస్పెన్షన్ రద్దు అయిన ఎంపీల్లో సీపీఐ(ఎం)కు చెందిన ఎస్.వెంకటేశన్, కాంగ్రెస్ ఎంపీలు గుర్జీత్ సింగ్ ఔజ్లా, హిబ్బి ఈడెన్, సి. కిరణ్ కుమార్ రెడ్డి, అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మానికం ఠాగూర్, ప్రశాంత్ పడోల్, డిన్ కురియకోస్ ఉన్నారు. సస్పెన్షన్ ఎత్తివేసిన తర్వాత ఆ ఎనిమిది మంది ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి నివాళి అర్పించారు. దీంతో బడ్జెట్ సమావేశాల మొదటి విడతలో ఫిబ్రవరి 3న సస్పెన్షన్‌కు గురైన ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలు 43 రోజుల తర్వాత బడ్జెట్ సమావేశాల రెండో విడత సమావేశాలకు హాజరుకానున్నారు.

# కేసీ వేణుగోపాల్‌తో సీఎం భేటీ

(మొదటిపేజీ తరువాయి)

చర్చించారు. కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం కోసం ఎనిమిది మందితో ఏఐసీసీ కమిటీ వేసిన నేపథ్యంలో... దాని మార్గదర్శకత్వంలో పని చేయాలంటూ ఖర్గే ఆదేశించారు. దీంతోపాటు డిప్యూటీ స్పీకర్ పదవి, పార్టీ పదవులు, కార్పొరేషన్ చైర్మెన్ పదవుల పంపకాలపై వారు చర్చించినట్టు సమాచారం. త్వరలోనే వీటిని భర్తీ చేస్తామంటూ సీఎం వివరించారు. వాస్తవానికి కాంగ్రెస్ అగ్రనేత సల్మాన్ ఖుర్షీద్ రచించిన పుస్తకావిష్కరణ సభలో పాల్గొనేందుకే సీఎం ఢిల్లీ వెళ్లారనే చర్చ కొనసాగింది. కానీ సంబంధిత వివరాలేవీ వెల్లడి కాలేదు.

**నేడు అసెంబ్లీలో పలు అంశాలపై ప్రశ్నోత్తరాలు**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం అధికార, ప్రతిపక్ష సభ్యులు పలు అంశాలపై ప్రశ్నలను సంధించనున్నారు. ఈ మేరకు స్పీకర్ కార్యాలయం ప్రశ్నల జాబితాను విడుదల చేసింది. వైద్యం, ఆరోగ్యం, వికలాంగులకు వివాహ ప్రోత్సాహకాలు, మూసీ పునరుజ్జీవం, ఆదర్శ పాఠశాలలకు భవనాలు, వయోవృద్ధులకు పింఛన్ల పెంపు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, రాజీవ్ యువ వికాసం పథకం, జనగాం నియోజకవర్గంలో రహదారులకు మరమ్మతులు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థ పదార్థాల నిర్వహణ, ఆర్అండ్‌బీ పరిధిలో రోడ్ల నిర్మాణం తదితరాంశాలపై సభ్యులు ప్రశ్నలను వేయనున్నారు.

**లోక్‌భవన్‌లో ఘనంగా ఉగాది వేడుకలు**

హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాశ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలు మార్చేశారని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా... ఇప్పుడు మద్దత్వివండి!

(మొదటిపేజీ తరువాయి)

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె, ఈ మేరకు వైసీపీ అధినేత జగన్ ను డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఈవీఎంలు మార్చేశారంటూ వైసీపీ నేతలు ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దానిపై నిజాయతీ ఉంటే తమ ఎంపీలతో అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయించాలని షర్మిల అన్నారు. "రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానానికి మద్దతు ప్రకటించాలి. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి" అని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఎన్నికల సంఘాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నారని, రాజ్యాంగ విరుద్ధంగా నడిపిస్తున్నారని షర్మిల ఆరోపించారు. జగన్‌కు నిజంగా ధైర్యం ఉంటే, వైసీపీ ఎంపీల మద్దతును వెంటనే ప్రకటించాలని ఆమె స్పష్టం చేశారు.

# మాటల యుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళా సంఘాలకు వడ్డీ చెల్లించకుండా ఎగొట్టారంటూ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు. కేటీఆర్ విమర్శలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క ధీటుగా సమాధానం చెప్పారు.

**జీరో వ్యాల్యూ సీఎం...420 సర్కార్ : కేటీఆర్**

'గవర్నర్ ప్రసంగానికి విశ్వసనీయత, గౌరవం లేదు. సీఎం సంతకానికి జీరో వ్యాల్యూ. ప్రజల దృష్టిలో కాంగ్రెస్ సర్కార్‌కు జీరో వ్యాల్యూ. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి సంతకం చేసిన ఫైలు ఎక్కడకు పోయింది? ఆ ఫైలును వెలికితీసేందుకు సిట్ వేయాలి' అని బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు అసెంబ్లీలో డిమాండ్‌చేశారు. ఆరు గ్యారంటీల విషయంలో రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగం తప్పులతడక అని విమర్శించారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు అన్నట్టుగా కాంగ్రెస్ పాలన ఉందన్నారు. కమీషన్లు, డైవర్షన్లు, బుల్డోజర్ల చప్పుళ్లు, అప్పులు, బూతుల మోతలు తప్ప ఏమీ లేవని ఎద్దేవా చేశారు. అప్పుల్లో తెలంగాణ ఆల్‌టైం రికార్డు సృష్టించిందని విమర్శించారు. 420 హామీల మ్యానిఫెస్టో అమలు ఏమైంది? ఒక్కో కుటుంబానికి రూ. 2.50 లక్షలు ఎక్కడ అందుతున్నాయి? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. పెన్షన్లు పెంచి ఇవ్వనందుకు ధన్యవాదాలు తెలపాలా? నిరుద్యోగులకు భృతి, ఉద్యోగాలు భర్తీ విస్మరించినందుకు ధన్యవాదాలు తెలపాలా? అని నిలదీశారు. ఎన్నికలకు ముందు ప్రచారంలో రేవంత్‌రెడ్డి దానకర్ణుడిలా మాట్లాడి, ఓట్లు వేశాక కుంభకర్ణుడిలా నిద్రిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా 2014-23 మధ్య కాలంలో ఇచ్చిన రేషన్‌కార్డుల గురించి ప్రస్తావించారు. గవర్నర్ ప్రసంగంలోనే రెండున్నరేండ్ల పాలనలో ఐటీ రంగంలో ఏడు వేల ఉద్యోగాలు తగ్గిపోయాయని ఉందని ఎత్తిచూపారు. ఐటీ ఎగుమతులు, గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడుల ఒప్పందాలపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతున్నదని విమర్శించారు. సీఎం, మంత్రులు నిధులు తేవడానికి ఢిల్లీకి వెళ్లడం లేదనీ, ఢిల్లీకి వెళ్లి నిధులు ఇచ్చి వస్తున్నారని ఆరోపించారు. మహిళలకు రూ. 57వేల కోట్ల వడ్డీలేని రుణం ఇచ్చినట్టు కాగితం చూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానంటూ కేటీఆర్ సవాల్ విసిరారు. లేదంటే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తన పదవి రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. మూడుసార్లు రైతుబంధు ఆపారని విమర్శించారు. వరికి బోనస్ విషయంలో కొర్రీలు పెట్టిన కాంగ్రెస్...మిగతా పంటలకు బోనస్ ఇవ్వడం లేదన్నారు. మహిళలకు రూ. 2500, ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. గురుకులాల్లో విషాహారం తిని రెండు వందల మందికిపైగా పిల్లలు చనిపోయారని చెప్పారు. విదేశీ విద్యా నిధులను ఆపేసి విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున భూముల పందేరానికి తెరలేపిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ. 16 వేల కోట్లతో మూసీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తే, కాంగ్రెస్ సర్కారు దాన్ని రూ.1.5 లక్షల కోట్లకు అంచనా వేసిందని చెప్పారు. రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్ల కోసం పేదల ఇండ్లను కూల్చుతున్నారని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో గ్రాఫిక్స్ మాయాజాలం చేస్తున్నారన్నారు. జర్నలిస్టులపైనా, సోషల్‌మీడియాపైనా అణిచివేతకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలని సర్కారు భావిస్తోందనీ, అది సాధ్యం కాదని స్పష్టం చేశారు.

**మహిళలు అంటే ఎప్పుడూ చులకనే : మంత్రి సీతక్క**

బీఆర్ఎస్‌కు మహిళలు అంటే ఎప్పుడూ చులకనే అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. బ్యాంక్ లింకేజి ద్వారా మహిళా సంఘాలకు రూ. 57వేల కోట్లు వడ్డీలేని రుణం ఇచ్చామన్నారు. 99శాతం మహిళా సంఘాలు తీసుకున్న అప్పుకు రీపేమెంట్ బాగా చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అభయహస్తం రూ. 3వేల కోట్లు ఎగొట్టిందన్నారు.

**ఓపిక తెచ్చుకోండి : మంత్రి కోమటిరెడ్డి**

కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. రేషన్ కార్డులు ఇచ్చినందుకు, యంగ్ ఇండియా స్కూల్ కట్టిస్తున్నందుకు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ఇచ్చినందుకు, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నందుకు, సన్నవడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలని కేటీఆర్‌కు సూచించారు. తమ ప్రభుత్వం పేదల కోసమే ఉందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు రూపాయల అప్పులు చేసిపోతే ఒప్పందాల్లో భాగంగా పదేండ్ల తర్వాత తమ ప్రభుత్వం వడ్డీలు కడుతున్నదనీ, అప్పుల రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు కేటీఆర్ తమ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపాలన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఓపికగా ఉండాలని హితవుపలికారు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టినందుకు రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**కంపెనీల ఒప్పందాలపై శ్వేతపత్రం : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

బయట ఎవరో రాసిచ్చిన స్క్రిప్టు తెచ్చి కేటీఆర్ చదువుతున్నట్టు ఉందని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. బీఆర్ఎస్ మాదిరిగా ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు కేంద్రం చుట్టూ తిరగట్లేదని విమర్శించారు.

# ఏపీ ప్రజలు ఆందోళన చెందవద్దు

(మొదటిపేజీ తరువాయి)

వినియోగదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆస్పత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు గ్యాస్ కొరత రాకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టవ్‌ల లభ్యతను కూడా పరిశీలించాలని సూచించారు.

**పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తరణే లక్ష్యం**

ఎల్పీజీ సరఫరాను పర్యవేక్షిస్తూనే, దీనికి శాశ్వత ప్రత్యామ్నాయంపై ముఖ్యమంత్రి దృష్టి సారించారు. రాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్వర్క్‌ను మరింతగా విస్తరించడం ద్వారా ప్రజలపై భారం తగ్గించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజల ఇళ్లకు చేర్చడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్ జీ), పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్ జీ) వినియోగాన్ని గరిష్ఠంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. గతంలో ఎల్ఎన్జీని ఏపీకి కేటాయించుకుని, రెండు సీజన్లలో పైప్ లైన్ ద్వారా కొండపల్లి వరకు తీసుకురాగలిగామని సీఎం గుర్తు చేశారు. తక్కువ వ్యయంతో కూడిన ఇంధనాన్ని వినియోగదారులకు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఏజీ అండ్ పీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, జీజీపీఎల్, ఐఓసీఎల్, మెఘా గ్యాస్ వంటి సంస్థలు 198 సీఎన్జీ స్టేషన్ల ద్వారా గ్యాస్ సరఫరా చేస్తున్నాయని, 1.68 లక్షల గృహాలకు కనెక్షన్లు ఇచ్చే మౌలిక సదుపాయాలు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, అమరావతితో పాటు ఇతర పట్టణ ప్రాంతాల్లో పైప్డ్ గ్యాస్ నెట్వర్క్‌ను భారీగా విస్తరించేందుకు వెంటనే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సహకరించేలా పెట్రోలియం కంపెనీలతో మాట్లాడి, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు.

**'ఏపీ వన్' యాప్‌తో సత్వర సేవలు**

ఈ సమీక్షలో కేవలం ఇంధన అంశాలకే పరిమితం కాకుండా, పలు పాలనాపరమైన అంశాలపైనా సీఎం ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని, వారికి సంక్షిప్త సందేశాలు పంపాలని సూచించారు. విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం రూపొందిస్తున్న 'ఏపీ వన్ యాప్'ను త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ శాఖలు 'డేటా లేక్', 'అవేర్' వేదికలను ఏ మేరకు వినియోగించుకుంటున్నాయో గుర్తించి, వేసవిలో తాగునీరు, వడగాల్పులు, పశుగ్రాసం వంటి అంశాలపై ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని, స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ ఉన్నతస్థాయి సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులు, గెయిల్, ఓఎన్జీసీ, వివిధ పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

బజ్జీలు అమ్ముకునే మోహన అనే మహిళ నన్ను కలిసి, ప్రభుత్వ సాయం వద్దని, తన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తే చాలని కోరారు. ప్రజల ఆకాంక్ష ఇదే. అందుకే ఉద్యోగాల కల్పనే మన సింగిల్ పాయింట్ ఎజెండా కావాలి" అని లోకేశ్ ఉద్ఘాటించారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు. గత టీడీపీ హయాంలో కేవలం 20 నెలల కాలంలోనే దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి తీసుకురాగలిగామని, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రాన్ని ఎంచుకున్నాయని లోకేశ్ గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితో ఇప్పుడు మరింత వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. "నూతన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఇప్పటికే కుదిరిన ఒప్పందాలను గ్రౌండింగ్ చేయడం మన ప్రధాన లక్ష్యం. గుర్తించిన 22 క్లస్టర్లలో అధికారులు నిపుణులుగా ఎదగాలి. ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లకుండా చూడాలి" అని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని, ఈ నెల 23న రెండో స్టీల్ సిటీకి శంకుస్థాపన చేస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. అమరావతిలో పనులు వేగంగా సాగుతున్నాయని, ఏప్రిల్ చివరి నాటికి ఉండవల్లి నుంచి సీడ్ యాక్సిస్ రోడ్డు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎవరికీ మేలు చేయని ప్రభుత్వం

**– కార్యకర్తల సమావేశంలో మాజీ సిఎం వైఎస్ జగన్**

**– రాష్ట్రంలో డ్రగ్స్‌తో పట్టుబడిన తొలి ఎంపి పుట్టా మహేష్**

**అమరావతి – సూర్య వాస్తవం:**

కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ప్రతిచోటా ఇదే చర్చ జరుగుతోందని మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ నాయకులతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికి కూడా కూటమి ప్రభుత్వం మేలు చేయలేదని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోందన్నారు. రెండేళ్లలో ఈ ప్రభుత్వం రూ.3.30 లక్షల కోట్ల అప్పులు చేసిందని పేర్కొన్నారు. ఒక్క అభివృద్ధి సంక్షేమ పథకం కొత్తగా పెట్టలేదని, ప్రభుత్వ ఆదాయాలు దారుణంగా పడిపోతున్నాయని పేర్కొన్నారు. ఎక్కడికక్కడ యథేచ్ఛగా దోపిడీ జరుగుతోందని, దేన్నీ వదలడం లేదని అన్నారు. పప్పుబెల్లాలకు అడ్డగోలుగా ప్రభుత్వ భూములు ఇచ్చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటప్పుడు ప్రభుత్వానికి ఆదాయం ఎలా వస్తుందని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తుల లాభాల కోసం పనిచేస్తూ ప్రభుత్వాన్ని ముంచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి ఇంకా మూడేళ్లు మాత్రమే ఉందని, ఏడాదిన్నర తరువాత పాదయాత్ర మొదలుపెడతానని పేర్కొన్నారు. ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని, అంతా కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఒంగోలు జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి చురుకుగా పనిచేస్తున్నారని అభినందించారు. 15 ఏళ్లకాలంలో ఎక్కువగా విపక్షంలోనే ఉన్నామని, ఆందోళనలు, నిరసనలు కొత్తకాదని తెలిపారు. 2019లో తాను సిఎం అయ్యేనాటికి ట్రెజరీలో రూ.100 కోట్లు కూడా లేవని చెప్పారు. అయినా కేలండర్ ప్రకటించి ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. వైసిపి ఐదేళ్లలో చేసిన అప్పును కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలో చేసిందని పేర్కొన్నారు. టిడిపి ఏలూరు ఎంపి పుట్టా మహేష్ డ్రగ్స్‌తో పట్టుబడ్డారని, రాష్ట్రంలో డ్రగ్స్‌తో పట్టుబడ్డ తొలి ఎంపి ఆయనేనని, అయినా పార్టీలో కొనసాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పెట్రోల్, డీజిల్, ఎరువులపై యుద్ధ ప్రభావం

యుద్ధాల్లో స్పష్టమైన విజేతలు ఉండటం చాలా అరుదు. సామాన్య ప్రజలే తరచూ భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుంది.ప్రపంచ ఇంధన మార్కెట్లు, సరఫరా గొలుసులు అస్తవ్యస్థంగా మారడంతో, కొన్ని దేశాలు తీవ్ర ఆర్థిక పర్యవసనాలను ఎదుర్కోవాల్సి వస్తోంది.అయితే ఇంతటి అనిశ్చితిలోనూ కొన్ని దేశాలు సరికొత్త వ్యూహాత్మక అవకాశాల కోసం చూస్తున్నాయి.ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆ ప్రాంతంలో ప్రతికూల పరిణామాలను కలిగిస్తోంది.గల్ఫ్ దేశాలను అస్థిరపరిచింది. మధ్య ప్రాచ్యంలోని వేలాది మంది ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో తమ ఇళ్లను విడిచి బయటికి వెళ్లిపోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.చమురు ధరల పెరుగుదల, గల్ఫ్‌లో హార్ముజ్ జలసంధి వద్ద సముద్ర రవాణాకు కలుగుతున్న అంతరాయం వ్యాపారులకు, వినియోగదారులకు మరింత ఖర్చును పెంచుతోంది.ఇరాన్ రష్యాకు కీలకమైన మిత్రదేశం. అత్యంత ముఖ్యమైన సైనిక భాగస్వామి. సిరియాలో బషర్ అల్-అసద్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చడం, వెనెజ్వెలాలో నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన తర్వాత.. మాస్కోకు దౌత్యపరంగా ఎదురైన మరో ఎదురుదెబ్బ ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించడం.అయితే, మధ్య ప్రాచ్యంలో నెలకొన్న సంక్షోభం యుక్రెయిన్‌తో రష్యా తలపడుతోన్న యుద్ధానికి ప్రయోజనకరంగా మారవచ్చు. ఎందుకంటే, అమెరికా తన సైనిక బలగాలను మధ్య ప్రాచ్య సంక్షోభం వైపు మళ్లించవచ్చు." పేట్రియాట్ క్షిపణులు, ఇంటర్‌సెప్టార్లు తగ్గిపోవడం రష్యాకు ప్రయోజనకరంగా మారుతుంది. దీనివల్ల యుక్రెయిన్‌కు అందే ఆయుధాల సంఖ్య తగ్గిపోతుంది" అని సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన పారిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటికల్ స్టడీస్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ నికోల్ గ్రాజేవ్‌స్కీ పర్షియన్‌కు చెప్పారు.తెహ్రాన్‌కు షాహెద్ డ్రోన్ల అవసరం పెరిగినందువల్ల యుక్రెయిన్‌లో మాస్కో సామర్థ్యాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపకపోవచ్చని నిపుణులు అంటున్నారు."యుక్రెయిన్‌తో యుద్ధం మొదలైనప్పుడు ఒక నిర్దిష్ట కాలం పాటు రక్షణ సహకారాల్లో భాగంగా రష్యా ఇరాన్‌పై ఆధారపడింది. అప్పుడు ఇరాన్ షాహెద్ డ్రోన్లను అందించింది. ముఖ్యంగా 2022-23ల్లో వీటి ప్రొడక్షన్ టెక్నాలజీని, ఈ డ్రోన్ల లైసెన్స్‌లను రష్యాకు అందించింది" అని అమెరికాలోని సెంటర్ ఫర్ నాన్-ప్రొలిఫరేషన్ స్టడీస్‌కు చెందిన యురేసియా డైరెక్టర్ హన్నా నోట్ తెలిపారు.'ఇప్పుడు యుక్రెయిన్‌లో యుద్ధం కొనసాగించడానికి రష్యాకు ఇరాన్ మద్దతు అవసరం లేని దశలో ఉంది. రష్యా సొంతంగా షాహెద్ డ్రోన్లను ఉత్పత్తి చేసుకోగలదు" అని తెలిపారు.ఇదే సమయంలో చమురు, గ్యాస్ సరఫరాలకు అత్యంత కీలక మార్గమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో చమురు ధరలు పెరిగాయి. ఇది యుక్రెయిన్ యుద్ధంతో తీవ్ర ఒత్తిడికి గురైన రష్యాకు కొంత ఆర్థిక ఉపశమనం కలిగిస్తుంది.రష్యా బడ్జెట్ ఎక్కువగా ఆ దేశ చమురు ఎగుమతులపైనే ఆధారపడింది. అప్పట్లో బ్యారల్ చమురు ధర 59 డాలర్లు ఉండేది. ప్రస్తుతం ముడి చమురు ధర గణనీయంగా పెరిగింది. ఒకానొక సమయంలో బ్యారల్ సుమారు 120 డాలర్లకు ఎగిసింది.గల్ఫ్‌లోని ప్రముఖ చమురు ఉత్పత్తిదారులు ఉత్పత్తిని తగ్గించడంతో.. ప్రస్తుతం చైనా, భారత్ వంటి ముఖ్యమైన మార్కెట్లకు రష్యా మరింత ఎక్కువగా ఎగుమతి చేసే అవకాశం ఉంది."గతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా అమెరికా భారత్‌ను అడ్డుకుంది. కానీ, ప్రస్తుతం సంక్షోభంతో భారత్‌కు కాస్త ఉపశమనాన్ని కల్పిస్తూ.. మళ్లీ రష్యా చమురు కొనుగోలుకు అనుమతిచ్చింది. కనీసం వచ్చే నెల వరకు ఈ కొనుగోళ్లు కొనసాగవచ్చు ' అని గ్లోబల్ ఎనర్జీ, కమోడిటీ మార్కెట్ ఇంటెలిజెన్స్ కంపెనీ ఆర్గస్ చీఫ్ ఎకనామిస్ట్ డేవిడ్ ఫైఫె చెప్పారు.ఈ సమస్యల నుంచి కొంత బయటపడేందుకు రష్యా చమురుపై ఆంక్షలను సడలించాలని ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి.ఇరాన్ యుద్ధం వల్ల చైనాపై పడే ప్రభావం ఏ మేర ఉంటుందో ఇంకా చూడాల్సి ఉంది.చైనా ముడిచమురు దిగుమతుల్లో కేవలం 12 శాతం మాత్రమే ఇరాన్ నుంచి వస్తుందని సెంటర్ ఆన్ గ్లోబల్ ఎనర్జీ పాలసీ తెలిపింది.పైగా, చైనాలో కొన్ని నెలలకు సరిపడా చమురు సరఫరాలున్నాయి. ఆ తర్వాత తేలికగా రష్యా సాయాన్ని కూడా చైనా కోరుతుండొచ్చు.అయితే యుద్ధం వల్ల, చైనా "ఎగుమతుల ఆధారిత పరిశ్రమల రంగం" ప్రభావితం చెందవచ్చని ఫైఫె తెలిపారు.ప్రాపర్టీ ధరలు పడిపోవడం, దేశీయ వ్యయం తగ్గిపోవడంతో సతమతమవుతున్న చైనా ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తిగా పనిచేసేది, ఆ దేశ జీడీపీలో 20శాతం వాటా ఉన్న ఎగుమతులే.హార్ముజ్ జలసంధిలో సముద్ర రవాణాకు నెలకొన్న అంతరాయం చైనాకు అంత పెద్ద సమస్య కాకపోవచ్చు. కానీ, చైనా ఉత్పత్తులు పశ్చిమానికి వెళ్లేందుకు అట్లాంటిక్ చేరుకోవడం క్లిష్టంగా మారవచ్చు.మరోవైపు, ఆసియా, యూరప్, ఆఫ్రికాలను కలిపే అరేబియన్ ద్వీపకల్పంలోని బాబ్ ఎల్-మాండెబ్ జలసంధిలో కూడా ఇరాన్ అండదండలున్న హౌతీలు దాడులు చేస్తున్నారు." ఇరాన్‌పై యుద్ధంలో చైనాకు దౌత్య అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. అమెరికాకు సమతూకంగా తనను తాను నిలబెట్టుకునేందుకు ఇది ప్రయత్నిస్తుంది" అని యూకే రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఫిలిప్ షెట్లర్ జోన్స్ చెప్పారు.మధ్య ప్రాచ్యంలోని చమురు, గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడ్డ ఆగ్నేయాసియా దేశాలు ఈ యుద్ధంతో ఎక్కువగా ప్రభావితమవుతాయి.కొన్ని ఇప్పటికే కఠినమైన చర్యలు తీసుకోవడం ప్రారంభించాయి. వీలైనంత త్వరగా ఆర్థిక ప్రభావాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నాయి.వియత్నాంలో ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి డీజిల్ ధర 60 శాతం పెరిగింది. వీలైతే ప్రతి ఒక్కరూ ఇళ్ల నుంచే పనిచేయాలని ప్రభుత్వం ఆదేశిస్తోంది.మధ్య ప్రాచ్యం నుంచి ముడిచమురు దిగుమతులపైనే 95 శాతం ఆధారపడ్డ ఫిలిప్పీన్స్‌లో ఎమర్జెన్సీ సేవల్లో పనిచేసే వారు మినహాయించి ప్రభుత్వ రంగ ఉద్యోగులు ప్రస్తుతం వారానికి నాలుగు రోజులే పనిచేస్తున్నారు.పాకిస్తాన్‌లో కూడా ఇదే రకమైన ఆంక్షలను ప్రవేశపెట్టారు. వీలైనప్పుడల్లా వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలను జారీ చేస్తున్నారు. యూనివర్సిటీ తరగతులన్నీ ఆన్‌లైన్‌లోకి మారాయి.యుద్ధభయంతో భారీ కొనుగోళ్ల కారణంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇబ్బంది పడుతోంది. పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. దీంతో, కార్లకు రోజుకు 10 లీటర్లు, మోటార్‌సైకిళ్లకు కేవలం రెండు లీటర్లు మాత్రమే ఇచ్చేలా పలు నిర్ణయాలను ప్రకటించింది.కానీ, యుద్ధం పర్యవసనాలు ఇంధన కొరతలకు మించి ఉండనున్నాయి.ప్రపంచవ్యాప్తంగా రైతులు తమ పంటల కోసం ఎరువులపై ఆధారపడ్డారు. ఈ ఎరువుల రవాణాలో అంతరాయాలు ఏర్పడితే, ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతకు ప్రమాదం వాటిల్లనుంది." ప్రపంచ యూరియాలో 30 శాతం హార్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంది. పెట్రో కెమికల్స్ నుంచి యూరియా వస్తుంది. ముడి చమురును శుద్ధి చేయడం ద్వారా పెట్రోకెమికల్స్ తయారవుతుంది. ప్రపంచ మార్కెట్ల నుంచి 30 శాతం యూరియాను తీసివేస్తే, ప్రపంచ ఆహార భద్రతపై తీవ్రమైన ప్రభావం చూపనుంది" థింక్ ట్యాంక్ చాథమ్ హౌస్ మిడిల్ ఈస్ట్ నిపుణులు నీల్ క్విలియం తెలిపారు.ప్రపంచంలో అతిపెద్ద గ్యాస్ ఎగుమతిదారుల్లో ఒకటైన, ఎరువుల కోసం యూరియాను ఉత్పత్తి చేసే ప్రధాన సంస్థల్లో ఒకటి ఖతార్ ఇంధన స్థావరాలపై దాడులు జరిగాయి. ఈ దాడులతో కంపెనీలు తమ ఉత్పత్తి, డెలివరీలను తాత్కాలికంగా నిలిపివేసేలా అత్యవసర చర్యలను ప్రకటించాల్సి వచ్చింది."ఆహార భద్రత , ద్రవ్యోల్బణంపై ప్రభావాన్ని మీరు చూడొచ్చు" అని క్విలియం తెలిపారు."ఈ ప్రభావం ఏ మేర ఉంటుందో ఇంకా లెక్కించలేదు. కానీ, పంటలకు ఇబ్బందులు ఎదురైతే, ఎరువుల కోసం రైతులు ఇబ్బంది పడితే మనం దీర్ఘకాలిక ప్రభావాన్ని చూడాల్సి రావచ్చు" అన్నారు.




## ఆకాశాన్నంటిన తిండి పదార్థాలు

- ఆకాశాన్నంటిన తిండి పదార్థాలు
- నేల చూపు చూస్తున్న కాయగూరల ధరలు
- సక్రమంగా లేని సప్లై చైన్ వ్యవస్థలో
- దళారులదే రాజ్యం

అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం

ఒక పక్క మార్కెట్‌లో బంగారం ధర దగదగ లాడు తోంది. ఇరాన్ ఇస్రేల్ అమెరికా యుద్ధం కారణంగా వంట గ్యాస్ లభ్యత లేకపోవడంతో ఇరవై శాతం పెరిగిన తిండి పదార్థాలు. సల సల కాగుతున్న వంట నూనెలు. మరోవైపు టమోటా, మిర్చీ, ఉల్లి, మునగ, పత్తి, చీనీ, సపోటా, కళింగర, దోస ధరలతో పాటు రొయ్యలు నేల చూపు చూస్తున్నాయి. ముఖ్యంగా పండ్ల మార్కెటులో సపోటా, చీనీ, జామ, కర్బుజా, కళింగర, దోస మార్కెటు లేదు . టమాట రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఆరుగాలం కష్టపడి పండించిన టమాటకు ధర రాక దిగాలు పడే పరిస్థితి నెలకొంది. ఆంధ్రాలో పలు మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో ఈసారి టమాట పంట ఎక్కువ దిగుబడి ఉంది. అయితే ప్రస్తుతం టమాట రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా తయారైంది. మార్కెట్టుకు తీసుకువచ్చిన టమాటా ధర కిలో రెండు రూపాయలు పడిపోవడంతో అక్కడక్కడ రైతులు రోడ్డుపై పారబోసి, పశువులకు మేతగా వేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రవాణా ఖర్చు విపరీతంగా పెరగడంతో సుదూర ప్రాంతాల్లో మార్కెట్‌కు సరుకు తరలించ లేక పోతున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి ధరల స్థిరీకరణ అనేది లేదు, అనంతపురం చీనీ మార్కెట్ యార్డ్‌లో కమిషన్ వ్యవస్థను రద్దు చేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. అమ్మకాలను వేలం ద్వారా నిర్వహించాలని పలు మార్లు రైతుసంఘాలు విజ్ఞప్తిని పట్టించుకోవడం లేదు. ప్రస్తుత కమిషన్ పది శాతం నుంచి నాలుగు శాతానికి తగ్గించినప్పుడే రైతు బాగుపడతాడు. మార్కెట్లలో 'ఈనం వ్యవస్థ' కారణంగా నారింజ రైతులు నష్టపోతున్న ప్రభుత్వం చోద్యం చూస్తోంది. చిని మార్కెట్ యార్డ్ లో అమలులో ఉన్న 'ఈనం వ్యవస్థను' రద్దు చేసి , పులివెందుల మార్కెట్ యార్డ్ లో అనుసరిస్తున్న నమూనా ప్రకారం వేలం ద్వారా అమ్మకాలు నిర్వహించాలి. ప్రస్తుతం చీనీ మార్కెట్లో డబుల్ సూట్ అని ఇరవై శాతం, తరుగు అని కొంత, అన్లోడింగ్ అని కొంత, మార్కెట్లో సెక్యూరిటీకి కొంత, వే బ్రిడ్జీ కొంత, వట్టికాయలకు కొంత తీసివేస్తే చివరికి రైతుకు మిగిలేది కొంతే. ఇంకా దుర్మార్గంగా రైతు అవసరాన్ని బట్టి తోటల దగ్గరే ముప్పై శాతం తగ్గించి స్పాట్‌లో డబ్బు ఇచ్చి కొంటున్నారు. మార్కెట్లకు తరలించిన రైతులు నిర్ణీత సమ యానికి రాలేక, వేలం పాటలు పాడలేకు పోతున్నారు. మార్కెట్ యార్డులు దుర్భరంగా ఉండటం, కనీస సౌకర్యాలు లేక తిండి తిప్పలు దేవుడెరుగు. రైతుకు మాత్రం గిట్టు బాటు ధర లేక ధర పడిపోయిందని రైతులు గగ్గోలు పెడుతుంటే, మార్కెట్లో మాత్రం కొనే పరిస్థితి లేదు. ఎన్నో కష్టాలు పడి టమాట సాగు చేస్తే మార్కెట్లో వ్యాపారులు మాయాజాలం ప్రదర్శించడం సరికాదని వాపోతున్నారు. రైతు నిర్ణయించాల్సిన ధరను వ్యాపారులు నిర్ణయం తీసుకోవడం ఏమిటి . రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం అని బూటకపు మాటలు మాట్లాడుతున్న ప్రభుత్వాలు రైతుల సంక్షేమం గురించి పట్టించుకోకుండా సంబరాలు జరుపుకుంటున్నారు. పండ్ల తోటల్లో మామిడి పంట చాలా ప్రముఖమైనది. ప్రపంచం మొత్తంలో సగం వరకు మామిడి ఉత్పత్తి మన భారత దేశంలో జరుగుతోంది గత దశాబ్ద కాలంగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్, ధాన్యం నిలువ చేసుకోవడానికి వేర్ హౌస్‌లు లేక రైతులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. అసమర్థ రవాణా వ్యవస్థ కారణంగా పెద్ద మొత్తంలో కూరగాయలు పొలాలలో కుళ్ళిపోతున్నాయి. సరఫరా గొలుసు అనేది ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వస్తువులను రవాణా చేయడం, దాని సంక్లిష్టతలు సాధారణ రవా ణాకు మించినవి. సరఫరా గొలుసు వ్యవస్థ ఉత్పత్తి, పంపిణీ, డెలివరీతో సహా వివిధ దశలను కలిగి ఉంటుంది, ఇవన్నీ ఉత్పత్తులు తమ ఉద్దేశించిన గమ్యస్థానాలకు సమర్థవంతంగా చేరుకోవడానికి దోహదం చేస్తాయి. రైతు ఆత్మహత్యల సమస్య నిజానికి ఒక విషాదకరమైన సంక్లిష్టమైన సమస్య, ఇది సరఫరా గొలుసు సవాళ్లకు మాత్రమే పరిమితం కాకుండా బహుళ కారణాలచే ప్రభావితమవుతుంది. అస్థిరమైన మార్కెట్ ధరలు, అధిక ఇన్‌పుట్ ఖర్చులు, రుణం బీమాకు సరిపడా ప్రాప్యత, నీటి కొరత, పంట వైఫల్యాలు పరిమిత మార్కెట్ అవకాశాలు వంటి అనేక సవాళ్లను రైతులు ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్లు, ఇతర సామాజిక, ఆర్థిక వ్యక్తిగత అం శాలతో కలిపి రైతు ఆత్మహత్యల బాధాకరమైన పరిస్థితికి దోహద పడతాయి. సరఫరా గొలుసు రైతుల జీవనోపాధిపై ప్రభావం చూపుతుండగా, రైతు ఆత్మహత్యలు విస్తృత వ్యవస్థాగత సమస్యలు వ్యక్తిగత పరిస్థితుల కలయిక నుండి ఉత్పన్నమవుతున్నాయి, వీటిని గుర్తించడం చాలా ముఖ్యం. రైతు ఆత్మ హత్యల సమస్యను పరిష్కరించడానికి వ్యవసాయ సంస్కరణలు, సామాజిక మద్దతు వ్యవస్థలు, మానసిక ఆరోగ్య అవగాహన, ఆర్థిక సహాయం స్థిరమైన వ్యవసాయ పద్ధతులతో సహా సమగ్రమైన బహుళ-డైమెన్షనల్ విధానాలు అవసరం. మెరుగైన మౌలిక సదుపాయాలు, మార్కెట్‌లకు ప్రాప్యత, సరసమైన ధరల విధానాలు సమర్థవంతమైన లాజిస్టిక్స్ వంటి వ్యవసాయ సరఫరా గొలుసును మెరుగుపరచడానికి చేసే ప్రయత్నాలు, రైతులు ఎదుర్కొంటున్న కొన్ని సవాళ్లను తగ్గించడంలో ఖచ్చితంగా సహాయ పడతాయి. రైతు శ్రేయస్సు కోరే ప్రభుత్వాలు తక్షణమే కోల్డ్ స్టోరేజి యూనిట్లు, మార్కెట్ సౌకర్యం, వేర్ హౌస్ నిర్మాణం చేపట్టాలి. రైతులు ధాన్యం నిలువ చేసుకోవడానికి గోదాములు గిడ్డంగులు ఏర్పాటు చేయాలి. రవాణా ఛార్జీలు, ఇతర నష్టాలను కలు పుకుని గతేడాది ఈ సీజన్‌లో కిలో పై ఐదు రూపా యలు వ్యయం పెరిగింది. ఈ ఏడాది మాత్రం రవాణాకు రూ.వేలు వెచ్చించి చెబుతూ ధరలు ఏక మొత్తంలో పెంచేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో దళారులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. మూడు సంవత్సరాలుగా వ్యవసాయ సాగు పనులు రెట్టింపు అయ్యాయి. గతంలో టమోటా నార వంద మొక్కలు అరవై రూపాయలు ఇప్పుడు వంద రూపాయలు. దుక్కి చేయడానికి, గట్లు చేయడానికి ఎకరాకు 1200 వ్యయం వచ్చేది ఇప్పుడు 2500 రూపాయలు. రవాణా, టోల్ చార్జీలు, కూలీల రేట్లు విపరీతంగా పెరిగాయి. ఏ పంట ఎక్కడెక్కడ పండిస్తున్నారో తెలిపే నాథుడే లేదు. వ్యవసాయ అధికారులు గణాంకాలు పూర్తిగా మరచి పోయారు. వ్యవసాయం జూదంగా మారిందని నిర్వాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా. యం. సురేష్ బాబు అభిప్రాయపడ్డారు.






## గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** గంజాయి రహిత జిల్లా గా అందరం కసిగట్టుగా తీర్చిదిద్దుదామని బ్రహ్మంగారిమఠం ఎస్సై శివప్రసాద్ తెలిపారు.డ్రగ్స్,గంజాయి కి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జన చైతన్య జీపు జాతా పేరుతో బ్రహ్మంగారి మఠం కు చేరుకుంది. మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలిలో జిల్లా ఉపాధ్యక్షులు గండి.సునీల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జీ.రామన్న,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ గంజాయి మత్తులో యువత తమ బాధ్యతలను మరచి భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు అన్నారు.ప్రభుత్వాలు వీటిపై కారణంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.వీరు వల్ల జరిగే అనర్థాల పై పాఠశాలలో,కళాశాలలో పాఠ్యపుస్తకాలలో చేర్చాలని అన్నారు.ప్రతి నియోజకవర్గ కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో క్రీడా మైదానాలలో ఆధునీకరించాలని అన్నారు.డ్రగ్స్,గంజాయి అంతం డివైఎఫ్ఐ పంతంగా సాగుతామని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విజయ్,నాయకులు అరవింద్,దేవా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్ల పట్టివేత....!



**పామిడి -సూర్యవాస్తవం :**పామిడి మండలంలో అక్రమంగా నిల్వ చేసి, బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్న గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎంపీడీవో కమ్మక్క ఎద్దుల పల్లి ఇన్చార్జి విఆర్వో భాగ్య తెలిపారు. పామిడి మండలంకు చెందిన గుత్తి సుదర్శన్ ఇండియన్ గ్యాస్, గార్లదిన్నె భారత్ గ్యాస్ సిలిండర్లు పామిడి మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలోని వీరభద్రప్ప సన్స్ బసవరాజు ఇంటిలో సోదాలు చేసి 18, ఇల్లూరు భారత్ గ్యాస్ 9 సిలిండర్లను గుత్తి ఇండియన్ గ్యాస్ 9 స్వాధీనం చేసుకుని గ్యాస్ గోడౌన్ కి అప్పగించారు. వారిపై చర్యలు నమోదు చేసినట్లు తెలిపారు.



## రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

### - టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి మహమ్మద్



**వేంపల్లె - సూర్య వాస్తవం:** రైతు సంక్షేమమే కూటమి ధ్యేయంగా పని చేస్తున్నదని టిడిపి క్లస్టర్ ఇన్ ఛార్జ్ మహమ్మద్ ఇనాయతుల్లా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక 7వ సచివాలయం పరిధిలో అన్నదాత సుఖీభవ పథకంకు సంబంధించి రైతుల ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతుల ఆకౌంట్‌లోకి రూ 6 వేలు స్వయంగా వేయడం జరిగిందని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద రైతుల ఆకౌంట్ లోకి డబ్బులు వేయడంతో రైతులు పంటలకు పెట్టుబడికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎద్దుల రాము, ఫయాజ్, గండికోటశివ, రమణ, మాజీ ఆర్మీ శివ,ఇస్మాయిల్,ప్రసాద్, భరత్, గంగధర్, రమేష్, ఇర్ఫాన్‌తో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని అధిగమించిన సింహాద్రిపురం మార్కెట్ కమిటీ

### - నాలుగేళ్ళలో తొలిసారి లక్ష్య సాధన



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి (బి.టెక్ రవి) సూచనలతో సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించినట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండి రామసూరా రెడ్డి తెలిపారు. సింహాద్రిపురం లోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో మంగళవారం ఆయన సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మార్కెట్ రుసుము రూ.24.00 లక్షలు లక్ష్యంగా ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు తెలిపారు. మార్కెట్ రుసుము మంగళవారం నాటికి రూ.24.15లక్షలు సాధించినట్లు తెలిపారు. సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి ఏర్పడి ఇప్పటికి నాలుగేళ్ళు అయిందని, కూటమి ప్రభుత్వ హయాంలోనే మొదటి సారి లక్ష్యాన్ని సాధించినట్లు ఛైర్మన్ బండి రామ సూరా రెడ్డి తెలిపారు. లక్ష్య సాధనకు కృషి చేసిన ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఛైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమం లో సహాయ కార్యదర్శి వి. శ్రీధర్ రెడ్డి, పర్యవేక్షకులు సి. హర్ష వర్ధన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సెయింట్ థామస్ స్కూల్‌లో ఘనంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహణ



**కదిరి - సూర్య వాస్తవం :** కదిరి సెయింట్ థామస్ పాఠశాల లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కరాటే మాస్టర్ షేక్షావలి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ పరీక్షను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులలో యు. హారిక, జి. వైనవి, కే. కేశవర్ధిని, ఎస్. కార్తీక, ఎస్. ఉదీప, ఎస్. సల్మాది, డి. గణేష్, ఎస్. విష్ణు తేజ ఉత్తీర్ణులై బెల్ట్‌లు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విద్యార్థుల ప్రతిభ, క్రమశిక్షణ అందరినీ ఆకట్టు కుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ ప్రిన్సిపల్ షబ్బీర్, పద్మజ హాజరై విద్యార్థులను అభినందించారు. అలాగే అధ్యాపకులు సాంబ, సుదర్శన్, నాగేంద్ర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, "ప్రస్తుత సమాజంలో కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంది. కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధైర్యం పెంపొందించుతాయని తెలిపారు ,ముఖ్యంగా ఆత్మరక్షణ పరంగా కరాటే , చూడు, లాంటి ఆత్మ రక్షణ ప్రక్రియకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు , ప్రతి విద్యార్థికి అవసరం" అని తెలిపారు. అలాగే, "మొదటి బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లోనే విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం గర్వకారణం. ఇది వారి కృషి, పట్టుదల మరియు గురువుల మార్గదర్శకత్వానికి నిదర్శనం" అని కొనియాడారు. కరాటే మాస్టర్ షేక్షావలి మాట్లాడుతూ, "విద్యార్థులను క్రమశిక్షణతో పాటు శారీరక, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెరుగైన క్రీడాకారులను తయారు చేస్తాము" అని తెలిపారు.

## బుడ్డ శనిగ రైతులకు

# ఇవ్వాల్సింది కొండంత - ఇచ్చింది గోరంత

- ముఖ్యమంత్రి గారూ!
  కొత్త పింఛన్లు ఎప్పుడు?
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** జిల్లాలో బుడ్డ శనిగ రైతులకు ప్రభుత్వం ఇవ్వాల్సింది కొండంతగాగా ఇప్పటివరకు ఇచ్చింది గోరంతని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ఫిబ్రవరి నెల 19వ తేదీన కడప జిల్లాలో 21 బుడ్డ శనిగ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, క్వింటాలుకు 5875 రూపాయలు చొప్పున మార్క్ ఫెడ్ ద్వారా ఈ కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగిందని తులసి రెడ్డి వివరించారు. ఇంతవరకు జిల్లాలో3032 మంది రైతుల వద్ద నుండి,12,630 మెట్రిక్ టన్నుల బుడ్డ శనిగలను కొనుగోలు చేయడం జరిగింది. ప్రభుత్వం వీరికి 74. 2 1 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 1.68 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చింది. ఒకవైపు వరి ధాన్యం రైతులకు కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటూ ఉంది. మరి బుడ్డ శనిగ రైతులకు సంబంధించి నెలరోజులైనప్పటికీ వారి ఖాతాల్లో డబ్బు జమ చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికే చాలా ఆలస్యమైంది.ఇంక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే బుడ్డ శనిగ రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**కొత్త పింఛన్లు ఎప్పుడు?**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతున్నప్పటికీ వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పింఛన్లకు సంబంధించి కొత్తగా ఒక్కరికి కూడా ఇవ్వకపోవడం శోచనీయమని తులసి రెడ్డి అన్నారు. ఈ 21 నెలల్లో పింఛన్లు పొందుతున్న వారు కొందరు చనిపోయారు.అనేకమంది కొత్తవారు అర్హులయ్యారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో 2024 మార్చిలో 66 లక్షల 34 వేల 372 మంది పింఛన్లు పొందగా కూటమిపాలనలో 2026 మార్చిలో 60 లక్షల 69 వేల 664 మందికి మాత్రమే పింఛన్లు ఇవ్వడం జరిగింది. అనగా 5 లక్షల 64 వేల 709 మందికి కోత పెట్టడం జరిగింది. 2026 ఫిబ్రవరిలో 60 లక్షల 96వేల 108 మంది పింఛన్లు పొందగా 2026 మార్చిలో 60 లక్షల 69 వేల 664 మంది పింఛన్లు పొందారు. అనగా ఒక నెలలోనే 26వేల మందికి కోత విధించడం జరిగింది. రెండు లక్షల 50 వేల పెండింగ్ దరఖాస్తులున్నాయి. 21 నెలలు అయినప్పటికీ పెండింగ్ దరఖాస్తులను ప్రభుత్వం పరిష్కరించలేదు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని కూటమి పార్టీలు సూపర్ సిక్స్ హామీలలో లో చెప్పడం జరిగింది.దాదాపు 17 లక్షల మంది ఈ పథకం కింద అర్హులు ఉన్నారు. నెలకు 4వేలు చొప్పున ఈ 21 నెలల్లో ఒక్కొక్కరికి 84 వేల రూపాయలు ప్రభుత్వం ఎగొట్టారు.

**కాంగ్రెస్ డిమాండ్లు**

1. కొత్తగా అర్హులైన వృద్ధాప్య,వితంతు, దివ్యాంగులకు 2026 ఏప్రిల్ మాసం నుంచి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
2. కుటుంబంలో ఒక్కరికే పెన్షన్ ఇవ్వడం కాకుండా ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.వృద్ధాప్య,వితంతు,దివ్యాంగుల పెన్షన్లు కుటుంబ పెన్షన్లు కావు.ఇవి వ్యక్తిగత పెన్షన్లు.
3. బిసి, ఎస్సి, ఎస్టి, ముస్లిం మైనారిటీలకు 2026 ఏప్రిల్ నుండి 50 ఏళ్లకే వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలి.

మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం,ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## దైవ సేవకుల ఐక్య సదస్సు



**పులివెందుల - సూర్య వాస్తవం:** రైల్వే కోడూరు బొజ్జవారిపల్లిలో ఉన్న ఇమ్మానియేల్ రక్షణ స్వస్థతశాల మందిరంలో (యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కౌన్సిల్ కౌన్సిల్,) దైవ సేవకుల ఐక్య సదస్సు కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరి గాళ్ళ, శాంతయ్య మంగళవారం నిర్వహించిన సభకు ముఖ్య అతిథులుగా దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్, మదర్ తెరిసా హ్యూమానిటీ అవార్డు గ్రహీత డాక్టర్ కోలా ప్రసాద్, యుసిపిఐసి కమిటీ మెంబర్స్ పాస్టర్ ప్రశాంత్, పాస్టర్ కృపా రాజు, పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ దేవరాజు సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని బొజ్జవారి పల్లి వాటర్ ట్యాంకు నుంచి భారీ జన సమూహంతో, బ్యాండ్ మేళాతో, చర్చి వరకు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోలా ప్రసాద్ సభలో మాట్లాడుతూ యూసిపిఐసి అనే సంస్థ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు రక్షణగా నిలుస్తుందని ఆయన అన్నారు. దేశంలో గాని, రాష్ట్రంలో గాని మతోన్మాద శక్తులకు క్రైస్తవులు చేసే కార్యక్రమాలకు ఎవరూ భయపడకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని తెలిపారు. క్రైస్తవులు ఏ కార్యక్రమం చేసిన అండగా నిలుస్తామని, వారి అభివృద్ధిలో ముందు ఉంటామని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఏ క్రైస్తవుడు పైన దాడి జరిగిన అక్కడ యుసిపిఐసి సమస్త గట్టిగా నిలబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గ నైజర్ రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ క్రైస్తవం అనేది మతం కాదు అదొక మార్గం అని,రాష్ట్రంలో ఏ దళితులపైన ఏ క్రైస్తవుడు పైన ఏ విధమైనటువంటి దాడి జరిగితే అక్కడ మేము ఉండి ఆ సమస్యకు పరిష్కారం చేసి వారికి కఠినమైన శిక్ష పడేవిధంగా యూసి పిఐసి ఆధ్వర్యంలో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి బిషప్ సుందర్ సింగ్, పాస్టర్ చంద్రపాల్, పాస్టర్ లూకా, సమతా నగర్ చర్చి ఫాస్టర్ ఉదయ్, బొజ్జవారిపల్లి చర్చిస్థాపకుడు జకరయ్య, సంఘ పాస్టర్ కిరణ్, పాస్టర్ సత్యం సర్దార్, పాస్టర్ శ్యాముల్, పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ జోసెఫ్, పాస్టర్ అహరోన్, పాస్టర్ పౌలు, పలువురు విశ్వాసులు, కాంగ్రెస్ పార్టీ పుల్లంపేట మండల అధ్యక్షులు సిగమాల రమేష్, రైల్వే కోడూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసల బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొని సభను జయప్రదం చేశారు.

## సేఫ్టీ యూనియన్ డ్రైవర్ అసోసియేషన్ సేవలు మరువలేనివి

### - డ్రైవర్ రాజేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**పులివెందుల - సూర్య వాస్తవం:** కడప జిల్లా సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ తరపున ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామానికి చెందిన డ్రైవర్ రాజేష్ అను అతను స్వర్గస్తులైనారు అతని ఆర్థిక పరిస్థితి సరిగా లేనంధువలన సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ తరపున డ్రైవర్ సహోదరులు, దాతలు ఇచ్చిన విరాళం రూ. 10వేలు, కమిటీ సభ్యులు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు రాజేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వాటిలో భాగంగా కమలాపురం ఇంఛార్జి వీరాంజనేయులు కూతురు థర్డ్ క్లాస్ చదువుతున్న అమ్మాయి సంజన పుట్టినరోజు సందర్భంగా తను దాచుకున్న కిడ్డీ బ్యాంకు నుంచి 500 రూపాయలు ఆ కుటుంబానికి విరాళంగా ఇచ్చింది. ఈ కార్యక్రమంలో సేఫ్టీ యూనియన్ డ్రైవర్ అసోసియేషన్ కడప డిస్టిక్ ప్రెసిడెంట్ ఎండి నూర్ మొహమ్మద్, కడప డిస్టిక్ సెక్రటరీ సూరిబాబు, అలాగే కడప డిస్టిక్ ఇంచార్జ దండు రాజేష్, పులివెందుల ప్రెసిడెంట్ జయరామిరెడ్డి, మైదుకూరు టౌన్ ప్రెసిడెంట్ గురివిరెడ్డి, టౌన్ ఇంచార్జ్ రవిశంకర్ రెడ్డి, కమలాపురం ఇన్చార్జి వీరాంజనేయులు, పాల్గొన్నారు.

## ఐదేళ్ల కౌన్సిల్‌కు వీడ్కోలు

### - 13వ వార్డు ప్రజలకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు - శికిలిగిరి ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ ఐదేళ్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో జరిగిన సమావేశంలో 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష భావోద్వేగంగా స్పందించారు. తనకు ఈ అవకాశం కలిపించిన తమ 13 వ వార్డు ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలియచేశారు. గత ఐదేళ్లలో తనతో కలిసి పనిచేసిన తోటి కౌన్సిలర్లు, మున్సిపల్ శానిటరీ సిబ్బంది, మీడియా మిత్రులకు, అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిల్ సమావేశాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రవేశపెట్టిన తీర్మానాలకు పార్టీలకు అతీతంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు ఈ అవకాశం కల్పించిన వైఎస్ఆర్సిపి నాయకత్వానికి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వై ఎస్ షర్మిలా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ప్రజాసేవ చేస్తూ, ప్రొద్దుటూరు అభివృద్ధి విషయంలో రాజి పడ కుండా, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఇర్ఫాన్ భాష తెలిపారు.

# ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ ఐదేళ్ల ప్రస్థానం

- పులివెందులను విస్మరిస్తున్న కూటమి ప్రభుత్వం
- అభివృద్ధి పనులకు బ్రేక్
- ప్రజలకు, సిబ్బందికి చైర్మన్ వరప్రసాద్ భావోద్వేగ కృతజ్ఞతలు





**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం మంగళవారంతో ముగియనున్న నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో చివరి సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ బాధ్యతల నుండి వైదొలుగుతూ తన ఐదేళ్ల అభివృద్ధి ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్య వాదాలు తెలిపారు. సమావేశం ప్రారంభానికి ముందు మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి,చైర్మన్ వరప్రసాద్ మరియు కౌన్సిలర్లు కలిసి కార్యాలయంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరియు మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.తమకు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన వైఎస్సార్ కుటుంబానికి ఈ సందర్భంగా కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ భావోద్వేగంతో మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి నేటి వరకు పులివెందుల పట్టణ ప్రజలు నాపై చూపిన నమ్మకం, మద్దతు వెలకట్టలేనివి అని ఈ ఐదేళ్ల కాలంలో పట్టణ అభివృద్ధి కోసం చేసిన ప్రతి ప్రయత్నంలోనూ ప్రజల ప్రోత్సాహం మరువలేనిది అని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో అంకితభావంతో పనిచేసిన సచి వాలయం సిబ్బందికి,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన వాలంటీర్లకు మరియు పారిశుధ్య కార్మికులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ మున్సిపల్ సిబ్బంది వెనకడుగు వేయకుండా ఐసోలేషన్ సెంటర్లు,మందులు,ఆహారం పంపిణీ చేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడారని ఆయన కొనియాడారు. పటిష్టమైన శానిటేషన్ వ్యవస్థ కారణంగా పులివెందులకు 2022లో 'బెస్ట్ ఇన్నోవేషన్ 2023లో 'క్లీన్ సిటీ' వంటి జాతీయ స్థాయి అవార్డులు రావడం మనందరికీ గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పులివెందుల అభివృద్ధిపై చూపుతున్న వివక్షను ఆయన తీవ్రంగా ఖండించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పులివెందులను ఒక స్మార్ట్ సిటీని తలదన్నేలా 'మోడల్ టౌన్'గా తీర్చిదిద్దారని వరప్రసాద్ పేర్కొన్నారు. విశాలమైన రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఆహ్లాదకరమైన పార్కులు,చెరువుల అభివృద్ధి, అత్యాధునిక లైటింగ్ వ్యవస్థతో పట్టణాన్ని సుందరీ కరించినట్లు తెలిపారు.ముఖ్యంగా విమానాశ్రయం తరహాలో నిర్మించిన ఆర్టీసీ బస్ స్టాండ్ పులివెందులకే గర్వ కారణమని కొనియాడారు.

**పనులు నిలిపివేసిన కూటమి ప్రభుత్వం**

రాష్ట్రంలో ప్రభుత్వం మారాక పులివెందులపై సీతకన్ను పడిందని వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు పూర్తి కావాల్సిన సిటిజన్ సర్వీస్ సెంటర్,మినీ సచివాలయం వంటి భవనాలను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు.మున్సిపాలిటీకి నెలకు 30 లక్షల ఆదాయం వచ్చేలా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ పనులు కూడా మధ్యలోనే నిలిచిపోయాయని, దీనివల్ల మున్సిపాలిటీకి ఆదాయ గండి పడుతోందని అన్నారు.కూటమి ప్రభుత్వం వైఖరి వల్ల పులివెందుల అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పదవులు,కుర్చీలు ఎప్పుడూ శాశ్వతం కావని ప్రజల గుండెల్లో నిలిచిపోయే పనులే శాశ్వతమని వరప్రసాద్ స్పష్టం చేశారు.వైఎస్సార్ మరియు జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ఎంపీ అవినాష్ రెడ్డి సహకారంతో పులివెందుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశామని,ఈ ప్రస్థానంలో తోడున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.తమ కౌన్సిల్ బాధ్యతలు తీసుకున్న తర్వాత మున్సిపల్ కార్యాలయంలో పారదర్శకత కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, కొత్త భవనం ద్వారా ఆధునిక సేవలు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. అనధికారిక కుళాయి కనెక్షన్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, పన్నుల వసూళ్లను పెంచి మున్సిపల్ ఆదాయాన్ని గణనీయంగా పెంచినట్లు వివరించారు. తన పదవీకాలం ముగిసినప్పటికీ, పులివెందుల ప్రజల పట్ల నాకున్న నిబద్ధత ఎప్పటికీ కొనసాగుతుంది.

బాధ్యతల్లో ఉన్నా లేకపోయినా,పట్టణ ప్రజలకు ఏ అవసరం వచ్చినా నాకు చేతనైన రీతిలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని స్పష్టం చేశారు.అనంతరం కౌన్సిల్ సభ్యులను మున్సిపల్ అధికారులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గెజిట్ ప్రకారం రుసుము వసూలు చేయాలి

- అధిక రేట్లు వసూలు చేస్తే పాడిన వేలంపాట రద్దు చేస్తాం
- మున్సిపల్ చైర్మన్, ఇన్చార్జి కమిషనర్





**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల కూరగాయల దినసరి, మటన్ దినసరి, వాహనాల దినసరి గేటుకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో ఇంచార్జ్ కమిషనర్ మునికుమార్ అధ్యక్షతన మంగళవారం వేలంపాట నిర్వహించారు. కూరగా యలకు సంబంధించి 59 లక్షల 16వేలకు భగీరధమ్మ వేలం పాట పాడి దినసరి మార్కెట్ ను దక్కించుకున్నారు. వాహనాలకు సంబంధించి సర్కారు వారి పాట 33 లక్షల 71 వేల రూపాయలు పాడగా గుత్తేదారులు పాడేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో వాహనాల పార్కింగ్ సంబంధించి వాయిదా వేశారు. జంతుప్రదర్శలకు సంబంధించి 33 లక్షల 74 వేల రూపాయలు సర్కారు వారి పాట పాడగా వెంకట చెన్నారెడ్డి 6,52,000 పాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,ఇన్చార్జ్ కమిషనర్ ముని కుమార్ లు మాట్లాడుతూ వేలం పాట పాడి దక్కించుకున్న గుతే దారులు నేడు సాయంత్రం లోపల మొత్తం అమౌంటును చెల్లించాలన్నారు. అలా చెల్లించని యెడల వేలంపాటను రద్దుచేసి తగ్గు పాట పాడిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలం పాట పాడిన మొత్తానికి 18% జీఎస్టీ కలిపి మొత్తం చెల్లించాలన్నారు. గెజిట్ ప్రకారం డబ్బులు వసూలు చేయాలని, అంతకుమించి ఎక్కువ వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు సవాలను రద్దు చేయడం జరుగుతుందన్నారు. వాహనాలకు సంబంధించి తొందర్లో మళ్లీ వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, గుత్తే దారులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులను వెలివేయవద్దు



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** క్షయ వ్యాధిగ్రస్తులను వెలివేయకుండా ఆదరించాలని క్షయ వ్యాధి సూపర్వైజర్ హరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెలుగు పాఠశాలలో క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతాయని వీటికి దూరంగా ఉండాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, గళ్ళ, జ్వరము,బరువు తగ్గుట, ఆకలి తగ్గడం, ఉమ్మిలో రక్తం పడటం ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి సంప్రదించాలన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా గల్ల పరీక్ష ,ఎక్రే ఆధునికమైన సీబీఎన్ ఏఏటి మరియు ఆర్టిపిసి తో పరీక్ష చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధి ఉన్నవారు ఆరు నెలలకు సరిపడే ఖరీదైన మందులు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తునికి చికిత్స సమయంలో నెలకు ప్రభుత్వం రూ.500 పోషకాహారం కొరకు ఆర్థిక సాయం ప్రభుత్వ అందిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి , ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడంలో ఎల్లప్పుడూ ముందువుంటాం

- డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్



**రాయచోటి - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా పరిధిలోని పీలేరు నియోజకవర్గానికి చెందిన నరేష్ అనే వ్యక్తి ఆసుపత్రిలో క్యాన్సర్ తో భాధపడ్తున్న పేషెంట్‌కు డాక్టర్ మైనుద్దీన్ సహకారంతో జాకీర్ అనే యువకుడు ఎ-నెగిటివ్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. పేషంట్ కుటుంబ సభ్యులు బ్లడ్ మోటీవేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్‌ని సంప్రదించగా జాకీర్ అనే యువకుడు చే దీప బ్లడ్ బ్యాంక్ నందు (ఎ-) రక్తదానం చేయించిన హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ జన వికాస్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్, జాకీర్‌లకు పేషంట్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు సమీర్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం పరీక్షను అడ్డుకోలేదని నిరూపించిన విద్యార్థి



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ఉరవకొండలో ప్రభుత్వ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి సమీన్, కొండపై నుంచి జారిపడి కాళ్లకు తీవ్ర గాయాలైనప్పటికీ, పట్టుదలతో పరీక్షకు హాజరయ్యాడు. నడవలేని పరిస్థితిలో నొప్పిని భరిస్తూ తన తండ్రి లెనిన్ బాబు సహాయంతో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రానికి చేరుకుని పరీక్ష రాసిన సమీన్ ధైర్యాన్ని పలువురు అధికారులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు.

## పక్షవాతం పేషెంట్‌కు మానవత ఆర్థిక సాయం



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** పక్షపాతంతో ఇబ్బందులు పడుతున్న పేషెంట్‌కు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. షేక్ హుస్సేన్ భాష వృత్తి రీత్యా డ్రైవర్ గా పనిచేసేవాడని పెరాల్సిస్ రావడంతో కుటుంబం చాలా కష్టంగా ఉందని దీంతో మానవత సభ్యులు గుర్తించి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం ఫకీరయ్య శివయ్య రమణ పాల్గొన్నారు


## నవోదయకు రఘు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**అనంతపురం- సూర్య వాస్తవం :** తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు నవోదయ పాఠశాల ప్రవేశానికి ఎంపికయ్యారని అనంతపురం సంగమేష్ సర్కిల్‌లోని రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు రఘు, గురుప్రసాద్, లోకేష్ మంగళవారం సంయుక్తంగా తెలిపారు. 2025 డిసెంబర్ 13న నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో తమ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచినట్లు పేర్కొన్నారు. పరీక్షలో తమ పాఠశాలకు చెందిన కె.హితేష్, ఎం.డి. అనీస్, బొమ్మలపాడు థాన్వి శ్రీ, ఎస్.కేదార్ రాజ్, ఎం.భాంధవి ప్రియదర్శిని, భీమిరెడ్డి యషింద్రాజ్, జతిన్ మొదటి జాబితాలో ఎంపికయ్యారని వివరించారు. ముఖ్యంగా భీమిరెడ్డి యషింద్రాజ్ రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంక్ సాధించడం గర్వంగా ఉందని డైరెక్టర్లు వెల్లడించారు. విద్యార్థులు, బోధన సిబ్బందిని డైరెక్టర్లు అభినందించారు.




## పరాభవ' నామ సంవత్సర విశిష్టత





**పులివెందుల - సూర్య వాస్తవం:** తెలుగు సంస్కృతిలో ప్రతి ఉగాది ఒక కొత్త ఆశకు, సరికొత్త కాలచక్రానికి ప్రారంభం. హిందూ జ్యోతిష్య శాస్త్రం ప్రకారం మొత్తం 60 సంవత్సరాల కాలచక్రంలో ఒక్కో ఏడాదికి ఒక్కో ప్రత్యేక నామకరణం ఉంటుంది. ఈ క్రమంలో, 2026 మార్చి 19న మనం జరుపుకోబోయే ఉగాదికి 'పరాభవ' నామ సంవత్సరం అని పేరు. సాధారణంగా 'పరాభవం' అంటే అవమానం లేదా ఓటమి అనే అర్థం స్ఫురించడంతో చాలామందిలో కొంత ఆందోళన నెలకొంటుంది. అయితే, ఆధ్యాత్మిక మరియు శాస్త్ర కోణంలో ఈ పేరు వెనుక ఉన్న లోతైన అంతరార్థం భిన్నంగా ఉంటుంది. గత ఏడాది 'విశ్వావసు' సంవత్సరాన్ని పూర్తి చేసుకుని, మనం 60 ఏళ్ల వరుసలో 40వదైన 'పరాభవ' సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం. సంస్కృత ధాతువుల ప్రకారం పరిశీలిస్తే, 'భవ' అంటే పుట్టుక లేదా సంపద అని అర్థం. అంటే మనలోని అజ్ఞానాన్ని, అహంకారాన్ని మరియు గతంలోని లోపాలను పరాజయం పాలుజేసి (పారద్రోలి), కొత్త జ్ఞానాన్ని, ఉన్నతమైన జీవన స్థితిని పొందడమే ఈ ఏడాది అసలు ఉద్దేశ్యం. మనలోని దుర్గుణాలను జయించి సుగుణాలను పెంపొందించుకోవడానికి ఇది ఒక చక్కని సమయమని పండితులు వివరిస్తున్నారు. జ్యోతిష్య గ్రంథాల ప్రకారం, ఈ ఏడాది ప్రకృతి మరియు సామాజిక అంశాలపై మిశ్రమ ప్రభావం ఉంటుంది. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ముఖ్యంగా వాణిజ్య పంటలు పండించే రైతులకు ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరగడంతో పాటు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల నుండి విముక్తి పొందేందుకు సరికొత్త వైద్య విధానాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. రాజకీయ రంగంలో ఉన్నవారికి కొన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ, పట్టుదలతో వ్యవహరించేవారు విజయం సాధిస్తారని జ్యోతిష్యం చెబుతోంది. గ్రహ సంచారాన్ని గమనిస్తే, ఈ ఏటా శని మరియు గురు గ్రహాల గమనం కీలక పాత్ర పోషించనుంది. ఉగాది రోజున జరిపే పంచాంగ శ్రవణంలో రాశిఫలాల ప్రకారం 'రాజపూజ్యం' మరియు 'అవమానం' లెక్కలు చూస్తారు. అవమానం కంటే రాజపూజ్యం ఎక్కువగా ఉన్న రాశుల వారికి విదేశీ యానం, ఆకస్మిక ధన లాభం వంటి శుభయోగాలు కలుగుతాయి. పేరు ఏదైనప్పటికీ, మన కర్మలే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయి కాబట్టి, భయపడకుండా ఆధ్యాత్మిక మార్గంలో యజ్ఞ యాగాదులు చేస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగితే ఈ 'పరాభవ' నామ సంవత్సరం గొప్ప మార్పులకు నాంది పలుకుతుంది

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


# ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

- కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల డిమాండ్
- నేటితో ముగిసిన మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం
- నేటి నుంచి ప్రత్యేక అధికారి పాలనలో కదిరి మున్సిపాలిటీ





**కదిరి - సూర్య వాస్తవం :** అధికారులు పట్టణంలోని ప్రజా సమస్యలపై దృష్టి సారించి పట్టణాభివృద్ధికి దోహదపడాలని మున్సిపల్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం హాల్లో కౌన్సిల్ సమావేశం జరిగింది సమావేశానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ దిల్షాద్ ఉన్నిసా అధ్యక్షత వహించారు. సమావేశానికి ఆర్డిఓ వివిఎస్ శర్మ హాజరయ్యారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎం రాజశేఖర ఆచారి, కౌన్సిలర్లు కిన్నెర కళ్యాణ్ కుమార్, కాశీంవలి, ఎం ఎం ఫయాజ్ అలీ ఖాన్, కేఎస్ షబ్బీర్ ఆల్ఫా ముస్తఫా తదితరులు మాట్లాడుతూ తమ కౌన్సిల్ పదవీకాలంలో వార్డుల్లోని చాలా ప్రజా సమస్యలను తమ చేతి మీద వరకు పరిష్కరింప చేశామని అన్నారు అయితే ప్రస్తుతం తమ పదవి కాలం ముగిసిన నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారానికి మీ వంతు సకాలంలో స్పందించాలని కోరారు. పట్టణంలో ప్రధానంగా మురుగునీటి కాలువలు దోమలు కుక్కలు బెడద ఎక్కువగా ఉందని వాటి భారి నుండి ప్రజలను రక్షించాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రత్యేక పరిపాలనాధి కారిగా ఆర్డీవో వివిఎస్ శర్మాను ప్రభుత్వం నియమించిందని ప్రత్యేక అధికారి కూడా ప్రజా సమస్యల పైన దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐ ఎస్ ఐ మార్క్ ఉన్న ఎల్ఈడి బల్బులను తక్కువ రేటుకు తాము సరఫరా చేస్తామని అధికారులకు వివరించారు మీరు ఎక్కువ రేటుకు కొటేషన్లు వేసుకొని ప్రజా సొమ్మును దుర్వినియోగం చేయాలని చూస్తే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు అధికారులు కూడా ముందు జాగ్రత్తతో ఆలోచించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కదిరి మున్సిపల్ పాలకవర్గానికి నేటితో పదవీకాలం ముగియడంతో నేటి నుంచి ప్రత్యేక అధికారి పాలల్లోకి కదిరి మున్సిపాలిటీ వచ్చింది మున్సిపల్ ప్రత్యేక పరిపాలన అధికారిగా కదిరి ఆర్డిఓ వివిఎస్ శర్మను ప్రభుత్వం నియమించింది ఈయన బుధవారం మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందరికీ ప్రత్యేక

**ధన్యవాదాలు: మున్సిపల్ ఛైర్‌పర్సన్**

తాను మునిసిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైనప్పటినుంచి ఇప్పటివరకు సహకరించిన మున్సిపల్ కౌన్సిలర్లకు అధికారులకు పట్టణ ప్రజలకు పేరుపేరునా మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కె ఎస్ దిల్షాద్ ఉన్నిసా బహవుద్దీన్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్‌గా నన్ను ఎంపిక చేసిన శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఇదే సందర్భంలో నా ఎంపికకు కృషిచేసిన కౌన్సిల్ సభ్యులందరికీ,పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ పది నెలల కాలంలో నాకు సహకరించిన మున్సిపల్ అధికారులకు, అనధికారులకు, కౌన్సిల్ సభ్యులకు, ప్రెండ్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, పట్టణ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్యంగా 10వ వార్డు ప్రజలకు, అందరికీ మరొక్కసారి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లను ప్రత్యేక అధికారి వివిఎస్ శర్మ మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కార్యాలయ సిబ్బంది ఘనంగ సన్మానించి వీడ్కోలు పలికారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**సింగనమల- సూర్య వాస్తవం :** శింగనమల మండలం సలకంచెరువు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన విధానం, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి వారి చదువు స్థాయి గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. పాఠశాలలో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకొని, అవసరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## 18వ తేదీన ప్రతి దివ్యాంగుడు హాజరై ఫ్రీ బస్సుపాసు పొందాలి

- దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షులు వంగి మాల రంగారెడ్డి



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** దివ్యాంగులకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని ప్రతి దివ్యాంగుడు హాజరై ఫ్రీ బస్సు పాసు పొందాలని వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగిమల్ల రంగారెడ్డి కోరాడు. మంగళవారం ఉదయం రాయచోటి లోని దివ్యాంగుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ మార్చి 18వ తేదీన అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కుటుంబాలకు ఇచ్చిన మాటప్రకారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఆర్ టి సి- డిఎం, ఆర్ఎంల ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఫ్రీ బస్సు పాసులు మంజూరు చేయబడతాయి. ఈ కార్యక్రమానికి దివ్యంగులందరు హాజరై ఫ్రీ బస్ పాసులను పొందాలని ఆయన తెలిపారు.ఫ్రీ బస్ పాస్ పొందుటకుగాను సదరం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని రంగారెడ్డి తెలియజేశారు. 18వ తేదీన నిర్వహించు సమావేశంలో దివ్యాంగులు ఫ్రీ బస్సు పాస్ పొందుటకు సులభంగా ఉంటుందని, ఈ విషయము తెలియని దివ్యాంగ సోదరులకు సైతం విషయం తెలియజేసి పిలుచుకొని రావలసిందిగా ఆయన ఈ సందర్భంగా తెలిపారు. దివ్యాంగులందరూ ఖచ్చితంగా రాయచోటి బస్టాండ్ దగ్గరికి ఉదయం 11 గంటలకు అవసరమైన ప్రూఫ్స్ తీసుకొనివచ్చి బస్ పాసు పొందాలని రంగారెడ్డి తెలియజేశారు.

# పదవీ కాలం ముగిసినా ప్రజల సేవలోనే ఉంటా

- వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేసే వరకు పోరాటం ఆగదు
- 4వ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్





**పులివెందుల - సూర్య వాస్తవం :** తమ పదవీ కాలం ముగిసినా, 4వ వార్డు ప్రజలకు తన సేవలు ఎప్పటికీ అందుబాటులో ఉంటాయని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రి అయ్యేదాకా పార్టీ తరపున, ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తానని పులివెందుల మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కిషోర్ వార్డు ప్రజలకు,మున్సిపల్ సిబ్బందికి మరియు వైఎస్సార్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. నా పదవీ కాలం మాత్రమే ముగిసింది, కానీ నాలో ఉన్న సేవాభావం కాదని,ఊపిరి ఉన్నంత వరకు 4వ వార్డు ప్రజలకు అండగా ఉంటూ మీకు ఏ చిన్న సమస్య వచ్చినా నా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి అని కిషోర్ భావోద్వేగంతో పేర్కొన్నారు.తన ప్రయాణంలో తెలిసి తెలియక ఎవరినైనా నొప్పించి ఉంటే మన్నించాలని ఆయన కోరారు.?వార్డు అభివృద్ధిలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పార్నపల్లి కిషోర్ ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కి,తోటి కౌన్సిలర్లకు మరియు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తన విజయానికి, సేవా కార్యక్రమాలకు వెన్నంటి నిలిచిన యువతకు,తన టీమ్ సభ్యులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. వ్యక్తిగతంగా, వార్డు అభివృద్ధికి అండగా నిలిచిన వైఎస్సార్ కుటుంబానికి ఆయన శిరస్సు వంచి నమస్కరించారు. వైఎస్ అవినాష్ రెడ్డికి, వైఎస్ మనోహర్ రెడ్డికి, వైఎస్ భాస్కర్ రెడ్డికి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి కి తన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవిలో ఉన్నా లేకపోయినా పార్టీ సైనికుడిగా ప్రజల మధ్యే ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు.

# శిశు మరణాలపై సమీక్ష

**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం :** అనంతపురంలోని స్థానిక డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో డాక్టర్ ఈబి దేవి అధ్యక్షతన జిల్లాలో జరిగిన మాతృ మరణాలు శిశు మరణాలు పై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఇందులో 6 శిశు మరణాలు పై సమీక్ష నిర్వహించడం జరిగింది. గ్రామస్థాయిలో పనిచేసిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ముఖ్యంగా మాత శిశు సేవలపై శ్రద్ధ వహించి భవిష్యత్తులో జిల్లాలో ఎలాంటి మాత శిశు మరణములు జరగకుండా చూడాలని చెప్పారు. ముఖ్యంగా గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వము నుంచి ఇచ్చు సేవలు పకడ్బందీగా నిర్వహించాలని గ్రామస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలో ఉన్న గర్భవతులు గాని బాలింతలు గాని చిన్న పిల్లలకు తగిన పరీక్షలు నిర్వహించి ప్రమాదకరమైన లక్షణములు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యాధికారి వద్దకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించి మందులు ఇప్పించి వాటిని క్రమం తప్పకుండా




వాడేలా చూడాలని చెప్పడం జరిగింది. గ్రామస్థాయిలో ముఖ్యముగా వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం చేపట్టినప్పుడు పిల్లలు వారి వయస్సు తగ్గ బరువు ఉన్నదా లేదా అని బరువులు చూడాలని, వారి ఎత్తుకు తగ్గ బరువు కొలతలను ఎం సి హెచ్ కార్డు నందు నమోదు చేయాలని సూచించారు. గర్భవతులు బాలింతలు మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన అంగనవాడి కేంద్రం నుండి పోషకాహారము తీసుకోవాలని అలాగే కాన్పు అయిన తర్వాత 180 రోజులు ఐరన్ మరియు క్యాల్షియం మాత్రలు వాడాలని చెప్పడం జరిగినది ప్రతి నెల 9వ తేదీ మరియు 10వ తేదీ పిఎంఎస్ఎంఏ ప్రోగ్రామ్ నందు కచ్చితంగా పీహెచ్ స్థాయిలో ఉన్న గర్భిణులకు వైద్య అధికారులకు తప్పక పరీక్ష చేయాలని మరియు అవసరమైన వారికి టిఫ స్కానింగ్ కు రిఫర్ చేయాలని దీని ద్వారా జన్యుపరమైన లోపములో గల పుట్టే పిల్ల లను నివారించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి డిఐఓ, డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్ డిసిహెచ్ ఎస్ డాక్టర్ సోమశేఖర్, మత్తుమందు వైద్యులు, డాక్టర్ దినకర్, చిన్నపిల్లల వైద్యులు, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి డిపిఎమ్ఓ, డాక్టర్ బి విష్ణుమూర్తి ఎన్‌సిడిపిఓ, పి ప్రమీల దేవి, హేమలత పాల్గొన్నారు.

## నవోదయకు విద్యార్థుల ఎంపిక కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి హర్షం



**వేంపల్లె - సూర్య వాస్తవం :** 2026 సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఎంపికకు ప్రవేశ పరీక్షల్లో స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కోచింగ్ కేంద్రంలో శిక్షణ తీసుకున్న బోరెడ్డి కనిస్క నందన్ రెడ్డి, మంత్రి విహాన్ రాజ్ ఇద్దరు విద్యార్థులు నవోదయ విద్యాలయానికి ఎంపికయ్యారు. దీంతో ఆ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో మరింత ఉన్నతంగా రానించాలని ఆకాంక్షించారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శివారెడ్డి, శివలక్ష్మి, తదితర బృందం, విధ్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాయచోటి పట్టణం లక్ష్మీపురం దూదేకుల పల్లెలోని అహమ్మదియా మసీదులో మంగళవారం సాయంత్రం ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు, రాయచోటి నియోజకవర్గ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. చిలకల పీరా, ప్రొద్దుటూరు వలి గారి ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది.మైనారిటీ సోదరులు ఆయనను గజమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రసాద్ బాబు మైనారిటీ సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ 'రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనది. కఠోర దీక్షలతో ఉపవాసాలు ఉంటూ లోక కల్యాణం కోసం ప్రార్థించడం అభినందనీయం. సమాజంలో సోదరభావం వెల్లివిరియాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ అల్లాను వేడుకుంటున్నాను." ఈ కార్యక్రమంలో కొండూరు రసూల్, రిజ్వాన్,షబ్బీర్, రాజా, వంకిరిపల్లి బాషా, వల్లూరి కమాల్, టీచర్ బాబ్జి, మసీద్ ఇంచార్జ్ సోహైల్ బాషా, కొండూరు అమీర్, చిన్నప్ప, పాలగిరి చిన్న రెడ్డి, పాలగీరి చికెన్ పీరా, పాలాగిరి పీరయ్య, దూదేకులపల్లె యూత్ సభ్యులు ఇబ్రహీం, వంకిరిపల్లి వాజీద్ బాషా, దర్బార్, జమిరుల్లా, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, మాజీ కౌన్సిలర్ సహదేవ, వాకా వాసు, బండ కింద మనోహర్, నాగచైతన్య, రాహుల్, రెడ్డయ్య,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముఖి 'మ్యాడ్' మేకోవర్..

# ఈ ఘాటైన పోజులు

బుల్లితెర రాములమ్మగా పేరు తెచ్చుకున్న శ్రీముఖి, ఇప్పుడు తన లుక్స్‌తో ఇంటర్నెట్‌లో సెగలు పుట్టిస్తోంది. లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన ఫోటోలు చూస్తుంటే ఫ్యాషన్ విషయంలో తన రూట్ పూర్తిగా మార్చేసినట్లు అనిపిస్తోంది. వైట్ బ్లేజర్, జీన్స్‌లో ఆమె ఇస్తున్న ఫోజులు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. శ్రీముఖి కేవలం యాంకర్‌గానే కాకుండా, తన స్టైల్ స్టేట్‌మెంట్‌తో నేటి జనరేషన్ ఆడియన్స్‌ను ఇన్‌స్పైర్ చేస్తోంది. ఈ ఫోటోషూట్‌లో శ్రీముఖి మేకోవర్ చాలా వెరైటీగా ఉంది. విరబోసిన జుట్టు, కళ్ళజోడుతో ఆమె ఇస్తున్న ఫోజులు ఒక పర్ఫెక్ట్ 'మ్యాడ్' వైబ్‌ను క్రియేట్ చేస్తున్నాయి. గతంలో కాస్త బొద్దుగా కనిపించిన ఈ బ్యూటీ, ఇప్పుడు చాలా ఫిట్‌గా తయారై అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అతిగా ఆభరణాలు వాడకుండా, సింపుల్ మేకప్‌తోనే తన గ్లామర్‌ను ఎలివేట్ చేసిన తీరు బాగుంది. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేయాలనే ఆమె తపన ఈ క్లిక్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. శ్రీముఖి కెరీర్ గ్రాఫ్ చూస్తే ఆమె పట్టుదల ఏంటో అర్థమవుతుంది. పటాస్ షోతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన ఆమె, తన ఎనర్జిటిక్ యాంకరింగ్‌తో టాలీవుడ్‌లో టాప్ యాంకర్లలో ఒకరిగా నిలిచింది. బిగ్ బాస్ షోలో రన్నరప్‌గా నిలిచి తన పాపులారిటీని మరింత పెంచుకుంది. బుల్లితెరపై నంబర్ వన్ యాంకర్‌గా రాణిస్తూనే, సినిమాల్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ప్రస్తుతం శ్రీముఖి తన కెరీర్ సెకండ్ ఇన్నింగ్స్‌ను చాలా ప్లాన్డ్‌గా ముందుకు తీసుకెళ్తోంది. కేవలం షోలు మాత్రమే కాకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కూడా లక్షల మంది ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్, స్పెషల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంటూనే, గ్లామర్ పరంగా తనను తాను హైలెట్ చేసుకుంటోంది. ఎప్పటికప్పుడు కొత్త లుక్స్‌తో మెరిసిపోతూ ఇండస్ట్రీలో తన ప్రాధాన్యత తగ్గకుండా చూసుకుంటోంది. ఒక యాంకర్‌గా మొదలై తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేసుకోవడం అంటే చిన్న విషయం కాదు. శ్రీముఖిలో ఉన్న ఆ కాన్ఫిడెన్స్, హుందాతనం ఆమెను అందరి కంటే భిన్నంగా చూపిస్తాయి. గ్లామర్‌ను కేవలం స్కిన్ షోలా కాకుండా, ఒక ఆర్ట్‌లా ప్రెజెంట్ చేస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ పిక్స్ ఇప్పుడు ఆమె ఫ్యాన్స్‌కు కన్నుల పండుగగా మారాయి. ఇక భవిష్యత్తులో అమ్మడు ఇంకా సర్ ప్రైజ్ లు ఇస్తుందో చూడాలి.



## 'ఆన్ ద స్పాట్‌లోనే షూటింగ్'..

# పవన్ కళ్యాణ్ స్టైల్‌పై శ్రీలీల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా కోసం మెగా అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. మార్చి 19న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కాబోతున్న నేపథ్యంలో, చిత్ర కథానాయిక శ్రీలీల పంచుకున్న సెట్ ముచ్చట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారాయి. పవన్ కళ్యాణ్ వర్కింగ్ స్టైల్, హరీష్ శంకర్ గ టేకింగ్ గురించి ఆమె చెప్పిన విషయాలు వింటే ఫ్యాన్స్‌కు పూనకాలు రావడం ఖాయం. సాధారణంగా ఏదైనా సినిమా షూటింగ్‌కు వెళ్లేముందు నటీనటులకు డైలాగ్స్ ఉన్న పేపర్లు ఇస్తారు. కానీ 'ఉస్తాద్' సెట్‌లో మాత్రం అంతా రివర్స్‌లో జరిగిందట. "షూటింగ్ మొత్తంలో నాకు ఒక్కసారి కూడా ముందే స్క్రిప్ట్ కానీ, డైలాగ్ పేపర్ కానీ ఇవ్వలేదు. ఇక అంతా ఆన్ ది స్పాట్ అక్కడికక్కడే జరిగిపోయేది" అని శ్రీలీల ఆశ్చర్యకరమైన విషయం చెప్పింది. హరీష్ శంకర్ కి ఫ్యాన్స్ కి ఏం కావాలో బాగా తెలుసని, అందుకే అప్పటికప్పుడు డైలాగ్స్ రాస్తూ పవన్ ఎనర్జీని సరిగ్గా వాడుకున్నారని ఆమె చెప్పుకొచ్చింది.

ఫ్యాన్స్ కోసం ఏదైనా చేసే పవన్: పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చాలా రిజర్వ్డ్ గా, మొహమాటంగా ఉంటారన్న సంగతి అందరికీ తెలిసిందే. కానీ అభిమానుల కోసం ఆయన తన స్వభావాన్ని కూడా పక్కన పెడతారట. సెట్‌లో ఏదైనా మాస్ సీన్ చేయడానికి ఆయన ఇబ్బంది పడుతున్నప్పుడు, హరీష్ శంకర్ వచ్చి 'సార్.. ఇది ఫ్యాన్స్ కోసం' అని ఒక్క మాట అంటే చాలు.. పవన్ వెంటనే ఓకే చెప్పేసి ఆ సీన్ చేసేవారట. అభిమానుల పట్ల ఆయనకు ఉన్న ఆ అంకితభావం చూసి తాను ఫిదా అయ్యానని శ్రీలీల ఎమోషనల్ అయ్యింది. చిన్న చిన్న విషయాలను కూడా ఆయన అప్రిషియేట్ చేసేవారని, ఆ హుందాతనం చూసి చాలా నేర్చుకున్నానని చెప్పింది. ఇక షూటింగ్ గ్యాప్‌లో ఆయన మొక్కల గురించి, ప్రకృతి గురించి ఎంతో ఆసక్తిగా అడిగేవారట. ఆయనతో డ్యాన్స్ చేయడం గురించి అడిగితే.. అదొక సస్పెన్స్ అన్నట్టుగా బదులిచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్, థమన్ అదిరిపోయే సంగీతాన్ని అందించారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డులు క్రియేట్ చేస్తున్న ఈ సినిమా, పవన్ కళ్యాణ్ వింటేజ్ మాస్ లుక్‌ను గుర్తుకు తెస్తుందని శ్రీలీల మాటలను బట్టి అర్థమవుతోంది. ఇక రేపు థియేటర్లలో పవర్ స్టార్ తన మేనరిజమ్స్‌తో ఏ రేంజ్‌లో రచ్చ చేస్తారో చూడాలి. మెగా ఫ్యాన్స్‌కు ఇది పక్కా ఉగాది ట్రీట్ అని చెప్పవచ్చు.





## రోహిత్ ఔట్..?

## ముంబై ఇండియన్స్‌లో

# ఐపీఎల్‌కు ముందే మంటలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ ఎడిషన్ మరొక్క రెండు వారాల్లో మొదలుకానుంది. ప్రతిష్ఠాత్మక ఈ లీగ్ ను కేవలం రెండు జట్లు మాత్రమే 5 సార్లు సాధించాయి. వాటిలో ఒకటి ముంబై ఇండియన్స్, రెండోది చెన్నై సూపర్ కింగ్స్. అయితే ,ఈ రెండు జట్లలో ముంబై టైటిల్ కొట్టక ఐదేళ్లు దాటింది. 2020లో చివరగా చాంపియన్ గా నిలిచిన ముంబై.. ఆ తర్వాత ఎన్నో మార్పులకు గురైంది. జట్టును తిరుగులేని స్థితిలో నిలిపిన టీమ్ఇండియా దిగ్గజం, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను తప్పించి.. రెండేళ్ల కిందట గుజరాత్ టైటాన్స్ నుంచి హార్దిక్ పాండ్యాను తీసుకొచ్చి మరీ పగ్గాలు అప్పగించారు. కానీ, ఫలితం శూన్యం. హార్దిక్ కెప్టెన్సీలో ముంబై వరుసగా పరాజయాల పాలైంది. పైగా ఆ జట్టులో తీవ్ర విభేదాలు ఉన్నట్లు సోషల్ మీడియాలో హల్ చల్ మొదలైంది. మరీ ముఖ్యంగా రోహిత్ పట్ల పాండ్యా అనుసరిస్తున్న తీరును ముంబై అభిమానులు జీర్ణించుకోలేకపోయారు. హార్దిక్ ను ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. చివరకు అతడు తన తప్పు తెలుసుకునేలా చేశారు. అయితే, జట్టు మాత్రం విజయపథంలోకి రాలేకపోయింది. గత సీజన్ లో మొదట్లో వెనుకబడినా, తర్వాత పుంజుకుంది. కానీ, టైటిల్ కొట్టలేదు. మళ్లీ ఇప్పుడు 19వ సీజన్ లో అయినా చాంపియన్ కావాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. కానీ, దానికంటే ముందే ముంబై ఇండియన్స్ గురించి వదంతులు మొదలయ్యాయి. అదికూడా హార్దిక్–రోహిత్ సెంట్రిక్ గా కావడం గమనార్హం. ొాశ్రీంశీ =ఖుఎ – ఐపీఎల్ 2026: సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ గా అభిషేక్ శర్మ? ొాఎజవతీఱంవఎవత్ రోహిత్ కు వార్నింగా? టీమ్ఇండియాకు 2024లో టి20 ప్రపంచ కప్ అందించిన తర్వాత అంతర్జాతీయంగా ఆ ఫార్మాట్ నుంచి రిటైరయ్యాడు రోహిత్ శర్మ. గత ఏడాది లీగ్ సందర్భంగానే టెస్టులకూ గుడ్ బై చెప్పాడు. కేవలం వన్డేలలో మాత్రమే కొనసాగుతున్నాడు. ఇక నిరుడు ఐపీఎల్ లఓ రోహిత్ ప్రదర్శన సాధరణమే. దీంతో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలో దించారు. కొన్ని మ్యాచ్ లకు గాయం పేరు చెప్పి పక్కనపెట్టారు. ఆ తర్వాతే అసలు కథ జరిగింది. టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చిన తర్వాత రోహిత్ దొరికిన సమయాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. అతడిపై ఉన్న ప్రధాన విమర్శ ఫిట్ నెస్ లోపం. నిరుడు ఐపీఎల్ సమయంలో రోహిత్ శరీరం తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. కానీ, తర్వాత 10 కిలోలకు పైగా బరువు తగ్గి అతడు ఆశ్చర్యపరిచాడు. అనంతరం ఆస్ట్రేలియా టూర్ లో రాణించాడు. అయితే, స్వదేశంలో ఇటీవలి న్యూజిలాండ్ సిరీస్ లో మాత్రం ఆకట్టుకోలేకపోయాడు. ఈ నేపథ్యమే చూపుతూ రోహిత్ కు హార్దిక్ వార్నింగ్ ఇచ్చాడంటూ ఊహాగానాలు రాసాగాయి. ొాశ్రీంశీ =ఖుఎ – బెంగళూరుకు బొనాంజా.. చిన్నస్వామి స్టేడియంలోనే మ్యాచ్ లు! జట్టులో ఉంచుతాడా? ఉంచడా? ఆటగాడి ప్రతిభ పరంగా బయట ఎన్ని చెప్పుకొన్నా.. మైదానంలో దిగే జట్టుపై కెప్టెన్ దే తుది నిర్ణయం. కాబట్టి ముంబై ఇండియన్స్ తుది జట్టులో రోహిత్ ను హార్దిక్ ఉంచుతాడా? లేక ఇంపాక్ట్ ప్లేయర్ గా దింపుతాడా? అన్నది అతడి చేతుల్లోనే ఉంటుంది. ఈ విధంగానే రోహిత్ బాగా ఆడకుంటే కష్టమే అంటూ హార్దిక్ అల్టిమేటం ఇచ్చినట్లు ఓ పోస్ట్ సోషల్ మీడియాలో నడుస్తోంది. వైరల్ కూడా కావడంతో ముంబై ఇండియన్స్ స్పందించింది. లాఫింగ్ ఎమోజీని పోస్ట్ చేసి.. మీరు ఏమైనా అనుకోండి అన్నట్లు చెప్పుకొచ్చింది. మరోవైపు ఐపీఎల్ పై వదంతులకు అడ్డు లేకుండా పోతోందని కొందరు నెటిజన్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



## జగన్మోహన్ రెడ్డి హయాంలో
# అన్ని రంగాలలో పులివెందుల అభివృద్ధి

- పులివెందుల అభివృద్ధిని విస్మరించిన కూటమి ప్రభుత్వం
- ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం
- మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్



**పులివెందుల– సూర్య వాస్తవం:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో పులివెందులను అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని దురదృష్టవశాత్తు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మున్సిపాలిటీ అభివృద్ధిని విస్మరించారని, గడచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పులివెందులలోని మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్ నందు సాధారణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఛైర్మన్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మరియు రెండవ వైస్ ఛైర్మన్ మున్సిపల్ సిబ్బంది మరియు కౌన్సిల్ సభ్యులు హాజరైన ఈ సమావేశం నందు వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టినటువంటి అభివృద్ధి పనుల గురించి మరియు పురోగతి గురించి కౌన్సిల్ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల రాష్ట్రానికి ఇద్దరు ముఖ్యమంత్రులను అందించిన ఘనత గల ప్రాంతమని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పులివెందుల అభివృద్ధి ఫలాలు ప్రజలు రుచి చూడగా ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి హయాంలో మరిన్ని అభివృద్ధి పనులతో రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా పేరు ప్రఖ్యాతులు పొందడం జరిగిందని అదేవిధంగా జగన్ రెడ్డి హయాంలో పులివెందులను అన్ని రకాలుగా అభివృద్ధి చెందడం జరిగిందని వాటిలో భాగంగానే విద్యా వ్యవస్థకు ప్రాధాన్యతనిస్తూ నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగమే అహోబిలాపురం మోడల్ స్కూల్ నిర్మాణమని, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు, ఉపాధి అవకాశాలలో భాగంగా ఆదిత్య బిర్లా టెక్స్టైల్స్ ఏర్పాటు, సంయు గ్లాస్ రెండవ దశ నిర్మాణం, వైద్య సేవలలో భాగంగా పులివెందులలోని ప్రధాన ప్రాంతాల్లో పట్టణ క్లినిక్ల ఏర్పాటు అదేవిధంగా రాష్ట్రానికి తలమానికంగా మెడికల్ కాలేజీ నిర్మాణం, పట్టణ సుందరీకరణ లో భాగంగా బోలే వార్డు, రాణి తోపు సుందరీ కరణ, ఉలిమెల్ల లేక్ సుందరీకరణ, సుబ్బారావు రెండవ దశ అభివృద్ధి పనులు, పట్టణంలో వీధిలైట్ల ఏర్పాట్లు, యువతకు క్రీడలపై మక్కువ పెంచే విధంగా రాష్ట్రానికే తలమానికంగా హాకీ క్రీడా ప్రాంగణం, క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని, ఆధ్యాత్మిక అంశాలలో భాగంగా అనేక దేవాలయాలను, మసీదులను, చర్చిల అభివృద్ధి, ముఖ్యంగా కరోనా లాంటి కష్ట కాలంలో ప్రజలకు పరిశుభ్రతను మరియు నిత్యవసరాలను అందించడం కరోనా నిర్ధారణ పరీక్షలు అయితే నేమి, ఐసోలేషన్ సెంటర్ల ఏర్పాటు మరియు చికిత్సలను అందించడం జరిగిందని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడంలోనూ, పట్టణ పరిశుభ్రతను సంరక్షించడంలోనూ, పారిశుద్ధ్య కార్మికులను చైతన్యపరిచి వారికి ఉచిత వైద్య శిబిరాలతో ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరిగిందని, మున్సిపాలిటీ ఆదాయ వనరులను ఆర్జించడంలో నూతన సదుపాయాలను కల్పించడంలో ముందుండి అనేక కాంప్లెక్స్ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని దురదృష్టవశాత్తు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిపోయాయని కనీసం వీధిలైట్ల నిర్వహణకు కూడా ప్రభుత్వం సహకరించే పరిస్థితిలో లేదని, రాష్ట్రంలో పరిశ్రమలకు రాయితీలు అందిస్తామంటున్నా కూటమి ప్రభుత్వం పులివెందులలో దశాబ్ద కాలంగా అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన గోవిందరాజ టెక్స్టైల్స్ మూతపడే పరిస్థితులు ఏర్పడుతుంటే కనీసం చక్కదిద్దే ప్రయత్నం చేయకపోవడం ఈ ప్రాంత అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యత కారణంగా కనిపిస్తోందని తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యపై
# అధికారులు చొరవ చూపాలి

### - మండల సమావేశంలో ఎంపిపి సుదర్శన్ రెడ్డి ఎదుట సమస్యల వెల్లువ



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** సభ్యులు కోరిన సమస్యలను మండల స్థాయి అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేయాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పలు సమస్యలపై సభ దృష్టికి తీసు కువచ్చారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలలో చాలా మంది రైతులకు నగదు జమ కావడం లేదని సభ్యులు తెలిపారు. మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులను విస్మరించడం బాధాకరమన్నారు. హౌస్ హోల్డ్ మ్యాప్ ఆధారంగా అన్నదాత సుఖీభవ వేయడం చాలామంది రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సభ్యులు సభ ఎదుట వాపోయారు. చుక్కల భూముల సమస్యలు పరిష్కారం చేయకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సభ్యులు వాపోయారు. భూములు రీ సర్వే చేస్తున్న గ్రామ స్థాయిలో అది సక్రమంగా అమలు కావడం లేదని వాపోయారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా ర్థులకు అందాల్సిన కోడిగుడ్లు, చిక్కీలు వారానికి రెండు రోజులకు కూడా యిచ్చే పరిస్థితులు లేవని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. వయసు 14 నుండి 15 లోపు గల ఆడపిల్లల కు ప్రభుత్వం ఉచితంగా హెచ్ బి వన్ వ్యాక్సిన్ ను అందిస్తుందని ప్రతి ఒక్కరూ కూడా తప్పకుండా ఆడపిల్లలు వ్యాక్సిన్ను వేయించుకోవాలని వైద్యులు సుమలత తెలిపారు. హెచ్.బి వ్యాక్సిన్ పై పాఠశాలల్లో అవగాహన కల్పించి ఆడపిల్లలకు తప్పక వ్యాక్సిన్ వేయించేలా చూడాలని సభ్యులు వైద్యులను కోరారు. ఐదు సంవత్సరాలగా మండల సమావేశ కార్యక్రమంలో తాము ఎన్నో సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చామని,ఇప్పటివరకు ఐదేలల్లో ఒక సమస్య కూడా పరిష్కారం కాలేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. బూడిద గుంటపల్లెలో స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని అనేకమార్లు సభ ఎదుటకు తీసుకువచ్చిన పట్టించుకోక పోవడం బాధాకరం అని సర్పంచ్ సంధ్యారాణి ఆవేదన చెందారు. తాగునీటి బోరుకు మరమ్మతులు చేయలేకపోవడం కూడా బాధాకరమనీ, ప్రజలు ఆగ్రహకానికి గురికాకముందే అధికారులు చొరవచూపి మరమ్మత్తులు చేయించాలని కోరారు. చెంచర్ల పల్లెలో తాగునీటి సమస్య తీవ్రతరం అయ్యిందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. చౌటుపల్లి ఎస్సీ కాలనీలో మోటార్ రిపేర్ చేయాలని కోరారు. లక్కిరెడ్డిపల్లి స్మశానంలో వేసిన బోర్లకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని సభ్యులు తెలిపారు. లక్కిరెడ్డిపల్లె కడప, రాయచోటి ప్రొద్దుటూరు కు ఆర్టీసీ బస్సులు నడపాలని గతంలో పలుమార్లు సభ్యులు సూచించిన యిప్పటికి వరకు ఆర్టీసీ వారు పట్టించుకోవడం లేదన్నారు. ఏప్రిల్ 2 తో పదవీకాలం ముగియనున్న సర్పంచులు ను సమావేశం అనంతరం ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,ఎంపీడీవో రెడ్డయ్య లు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దుశ్యాలు వాళ్ళతో సత్కరించి అభినందించ్చారు. ఈ కార్యక్రమములో ఎంపిడివో రెడ్డెయ్య , డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న, మండల ఉపాధ్యక్షులు సమరసింహ రెడ్డి, రౌతు నాగలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపిటిసి సభ్యులు దస్తగిరి, కోదండ శ్రీలత, రాములమ్మ, లక్ష్మినారాయణ, ఉదయగిరి యల్లమ్మ, సర్పంచ్ లు షేక్ భేగాం భి, వెంకటనారాయణ రెడ్డి,సిద్దక హరిత, అహల్య, మార్ల సంధ్యరాని, కళాడి సోనిరెడ్డి, రమణయ్య, తుమ్మల చంద్రమ్మ, గొర్ల ఓబులేస్వరమ్మా, గడ్డం కళ్యని, సుబ్బమ్మ,, కేశవయ్య, సి.రెడ్డెయ్య, ఎం. ఈ. ఓ చక్రీనాయక్, వ్యసాయ ధికారి రాజకుమారి, ట్రాన్సకో ఏ.ఈ. హరినాధ, వెలుగు ఏపిఎం.నిరంజన్, ప్రభాఖర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సుబ్బరాయుడు,శంకర్ నాయుడు, వలి, మహేంద్ర బాబు, ఓబులేసు ఐసిడిఎస్సి సిడిపిఓ జాహరాభి , ఈవోపీఆర్డి ఉషారాణి, వాటర్ షెడ్ ఏ. పి. ఓ. వెంకట్రామిరెడ్డి, తుమ్మల హరినాధ, పంచాయితీ కార్యదర్సులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## టిప్పర్ కింద పడి వ్యక్తి మృతి

**లింగాల క్రైమ్– సూర్య వాస్తవం:** లింగాల మండలం బోనాల గ్రామంలో టిప్పర్ కిందపడి దస్తగిరి 40 సంవత్సరాలు అనే వ్యక్తి మృతి చెందాడు మంగళవారం మధ్యా హ్నం మట్టి తోలుతున్న టిప్పర్ డ్రైవర్ టిప్పర్ వెనుక చక్రాలు ఎక్కి అక్కడికక్కడే మృతి చెందాడు వివరాల్లోకి వెళ్తే దస్తగిరి భారీ కొక్కి లైన్తో మట్టి పోయిస్తుండగా మరో టిప్పర్ కొక్కలేని వద్దకు రివర్స్లో రావడం జరిగింది రివర్స్ వస్తున్న టిప్పర్ను దస్తగిరి గమనించలేదు తిప్పన్న రివర్స్ నడుపుతున్న డ్రైవర్ కూడా దస్తగిరిని గుర్తించలేదు. దీంతో టిప్పర్ వెనుక చక్రాలు దస్తగిరిపై ఎక్కడంతో అక్కడికక్కడే మృతి



చెందాడు. దస్తగిరి మృతదేహాన్ని పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంతవరకు పోలీసులకు సమా చారం అందించలేదు. ఈ సంఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ప్రముఖ రాజకీయ విశ్లేషకునితో వేణుగోపాల్ రెడ్డి

**వేంపల్లె – సూర్య వాస్తవం:** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, సీనియర్ న్యాయవాది జీవిరెడ్డిని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి కలిశారు. మంగళవారం హైదరాబాద్లోని ఆయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సామాజిక, రాజకీయ అంశాలపై చర్చించారు. అలాగే భవిష్యత్లో రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడారు. అనంతరం జీవి రెడ్డికీ తన స్నేహ మిత్రులతో కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్ రెడ్డి, రాజశేఖరరెడ్డి, సురేంద్ర, శ్యాంబాబు, సుబ్బు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణపై అవగాహన



**కనేకల్ – సూర్య వాస్తవం:** కనేకల్ మండలంలోని గేణిగెర గ్రామంలో వడదెబ్బ నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌందర్య మాట్లాడుతూ, ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో ఎక్కువసేపు బయట ఉండడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని హెచ్చరించారు.వడదెబ్బకు తలనొప్పి, తల తిరగడం, అధిక దాహం, వాంతులు, అలసట, బలహీనత, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు.ప్రజలు రోజంతా తగినంత నీరు తాగడం, మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు ఎండలో బయటకు వెళ్లకుండా ఉండడం, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ ఉపయోగించడం, తేలికపాటి కాటన్ దుస్తులు ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు.వడదెబ్బకు గురైనవారిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి, చల్లని నీరు లేదా ఓఆర్ఎస్ ఇవ్వాలని, శరీరాన్ని తడి గుడ్డతో చల్లబరచాలని సూచించారు. అవసరమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వేసవికాలం ముగిసే వరకు ప్రజలు తగు జాగ్రత్తలు పాటించి వడదెబ్బతో పాటు ఇతర వ్యాధులనునివారించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌందర్య , శశికళదేవి ఏ ఎన్ ఎం, ప్రియాంక ఎం ఎల్ హెచ్ పి, ఆశ వర్కర్లు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌందర్య, శశికళ, ఏఎన్ఎం ప్రియాంక, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వెబ్సైట్ డిజైనింగ్లో రాణిస్తున్న ట్రిబుల్ ఐటీ విద్యార్థులు



**వేంపల్లె – సూర్య వాస్తవం:** ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు వెబ్సైట్ డిజైనింగ్లో తమ ప్రతిభను చాటుకుంటూ మరో మైలురాయిని సాధించారు. ఈసీఈ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న యువ ఇంజనీరింగ్ విద్యార్థి సాయినాథ్ రెడ్డి ఆధునిక సాంకేతికతతో రూపొందించిన "స్వర్గధామం" వెబ్సైట్ నంద్యాలలో ఘనంగా ఆవిష్కరించబడింది. "మరణం అనే మౌన సత్యాన్ని గౌరవంగా నిలబెట్టే సంకల్పమే స్వర్గధామం" అనే భావనతో రూపొందించిన ఈ వెబ్సైట్, సంబంధిత సేవలను కాలానుగుణంగా ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా రూపొందించబడింది. ఆధునిక డిజైన్, వేగవంతమైన పనితీరు, వినియోగ దారులకు సులభమైన అనుభవం ఈ మూడు అంశాలను సమన్వయం చేస్తూ రూపొందించిన ఈ వెబ్సైట్, సొల్యూషన్ స్పాట్ నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచింది. ఈ ప్రాజెక్టుకు నాయకత్వం వహించిన యువ పారిశ్రామికవేత్త సాయినాథ్ రెడ్డి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు సాయినాథ్ రెడ్డి, సొల్యూషన్ స్పాట్ టీమ్ను ఘనంగా సత్కరించి అభినందించారు. వారి ప్రతిభ, సేవా దృక్పథం, నిబద్ధతను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, "మా అంచనాలకు మించి సమగ్ర డిజిటల్ ప్లాట్ఫారమ్ను సొల్యూషన్ స్పాట్ అందించింది" అని ప్రశంసించారు. ఈ ప్రాజెక్ట్లో గౌసియా, లహరి, మణికుమార్ వంటి యువ ఇంజనీర్లు సేవా దృక్పథంతో పనిచేసి వెబ్సైట్ను విజయవంతంగా పూర్తి చేశారు.

## ప్రత్యేక అలంకరణలో భోగేశ్వరుడు

**పామిడి– సూర్య వాస్తవం :** పామిడిలోని పురాతన భోగేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా మంగళవారం అర్చకులు రామేశ్వర శర్మ అనిల్ స్వామి దేవాలయ ఈ ఓ కృష్ణయ్య,కమిటీ పర్యవేక్షణలో ప్రాదోశకాలం మాస శివరాత్రి పూజలు ఘనంగా చేపట్టారు. మహాన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం చేశారు. పంచామృతాలు, సుఘంధ ద్రవ్యాలు, కళషోదాక జలాలు, ఫల, పుష్ప, బిల్వ, రుద్రాక్ష అభిషేకాలు చేశారు. అర్చన, ప్రాకార ఉత్సవం గావించి మంత్ర పుష్ప సమర్పణ, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద, అల్పాహార వితరణ గావించారు. భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )



# సందిట్లో సడేమియా..!

- గ్యాస్ బండ పై బాదుడు
- గ్యాస్ డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్లు
- సిలిండర్ పై రూ.1800 నుంచి రూ.2 వేలు వసూళ్ల పర్వం..!
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం :**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఎల్పీజీ సరఫరా తగ్గిందనే సాకుతో గ్యాస్ ఏజెన్సీలు, డెలివరీ బాయ్స్ "సందట్లో సడేమియా" అన్నట్లు అక్రమ దందాకు తెరలేపాయి.యుద్ధ కారణాలను చూపుతూ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో జాప్యం చేస్తూ, కృత్రిమ కొరతను సృష్టించి బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా బ్లాక్ మార్కెట్లో కమర్షియల్ అవసరాలకు అధిక ధరలకు అమ్ముతూ వినియోగదారులను దోపిడీ చేస్తున్నాయి. వంట గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించి, హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థలకు ఎక్కువ ధరకు అమ్ముతున్నారు.పత్తికొండ గ్యాస్ ఏజెన్సీల డెలివరీ బాయ్స్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వినియోగదారులపై భారం మోపుతున్నారు. డెలివరీ బాయ్స్ ఒక్కో బండపై బిల్లుకంటే రూ.1800 నుంచి రూ.2000 వరకూ అదనంగా బాదేస్తున్నారు. వంటగ్యాస్ సరఫరా ఏమో కానీ దారుణమైన దోపిడీ పత్తికొండలో కొనసాగుతుంది .మరోవైపు గ్యాస్ ఏజెన్సీలు సైతం వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నాయి. గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు చేస్తోన్న అక్రమ దోపిడీతో వినియోగదారులపై అదనపు భారం పడుతుంది. ఇంటికే సిలిండర్ తెచ్చి ఇవ్వాల్సిన గ్యాస్ ఏజెన్సీలు మధ్యలో డెలివరీ బాయ్స్ రూపంలో ఇష్టానుసారంగా దోపిడీ చేస్తున్నాయి. ఈ విషయంపై ఫిర్యాదులు చేసినా ఎలాంటి పట్టింపు లేకుండా పోతోంది. వీటన్నిటికీ అధికారులే కారణం ఉంటూ యదేచ్ఛగా డెలివరీ బాయ్స్ చెబుతున్నారు. వారికి కూడా కమిషన్ ఇవ్వాల్సిందేనని తెగేసి చెబుతున్నారు.

**కరువైన అధికారుల నిఘా**

అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల గ్యాస్ ఏజెన్సీలు, డెలివరీ బాయ్స్ ఇష్టారీత్యా వ్యవహరిస్తూ, నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఈ పరిస్థితి వల్ల సామాన్య ప్రజలకు వంట గ్యాస్ సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

అవసరమైతే గ్యాస్ ఏజెన్సీలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీ, డెలివరీ బాయ్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పత్తికొండ ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి వినియోగదారుల హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే గ్యాస్ సరఫరా వ్యవస్థపై అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని, అక్రమంగా ధరలు పెంచే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.సకాలంలో అందించ కుండా ఇబ్బందులు గురిచేస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళారులను గుర్తించి వారి లైసెన్సులు రద్దు చేయాలని, నుండి వారితో కుమ్మక్కైన అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు





## పెద్దాసుపత్రి వైద్యుల
# పని తీరుపై అసహనం

- కలెక్టర్ ఆనంద్ ఆదేశం
- ఆస్పత్రికి వచ్చే రోగులతో వైద్యులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలి
- దురుసుగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవు
- రోగులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదు
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ హెచ్చరిక



**అనంతపురం వైద్యం – సూర్య వాస్తవం :**

ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు పేద కుటుంబాలకు చెందిన వారు. ఆస్పత్రికి వస్తే వారితో వైద్యులు, నర్సులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలి. అయితే అనంతపురం పెద్దాసుపత్రిలో పని చేసే కొందరు వైద్యులు, సిబ్బంది రోగులు, వారి సహాయకులతో దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. పత్రికల్లోనూ ప్రతి రోజూ కథనాలు వస్తున్నాయి. ఇకపై ఇటువంటి విపరీత ధోరణులను సహించేది లేదు. దురుసుగా ప్రవర్తించే వైద్యులు, సిబ్బంది తమ పని తీరు మార్చుకోవాలి. లేదంటే తీవ్రమైన చర్యలు తప్పవు. వారు ఎంతటి తోపులైనా ఇంటికి పంపాల్సి ఉంటుందని అనంతపురం కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ హెచ్చరించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం కలెక్టర్, కమిటీ చైర్మన్ ఆనంద్ అధ్యక్షతన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్, అడ్మినిస్ట్రేటర్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున రెడ్డి, సూపర్ స్పెషాలిటీ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బెన్డిక్ట్, డీఎంహెచ్ఓ ఈ.బి.దేవి, డీసీహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం డాక్టర్ శ్రీనివాస్, ఈ.ఈ. నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, కమిటీ సభ్యులు రత్నమయ్య, నరసింహులు, కొప్పుల వెంకటరమణయ్య పాల్గొన్నారు. ఆసుపత్రి ప్రగతి, పని తీరు వివరాలను సూపరింటెండెంట్ వివరించారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, దీనికి అవసరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రిలోని ఏసీలను మరమ్మతు చేసి అందుబాటులోకి తేవాలని, అగ్ని ప్రమాదాల నివారణకు నిబంధనల మేరకు అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సివిల్ పనులను వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలోని క్షయ నివారణ కేంద్రాన్ని జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి సీడీ హాస్పిటల్‌కు మార్చాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న రూ.86 లక్షల బడ్జెట్‌ను ఆసుపత్రికి అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించేందుకు అనుమతి ఇచ్చేలా పలు తీర్మానాలు చేశారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు అధ్వానంగా ఉన్నాయని, మెరుగుపరచకపోతే ఏజెన్సీని మార్చాలని కలెక్టర్ ఆనంద్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద విరాళాలు ఇచ్చిన హుండై మోల్డిస్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు బడ్జెట్ కోసం ఆరోగ్య శాఖ మంత్రికి ప్రత్యేక లేఖ రాసి మంజూరు కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. ఆసుపత్రి పరిశుభ్రత మెరుగుపరచాలని, తాగునీటి సమస్య రాకుండా చూడాలని సూచించారు.

# పోరంబోకు ప్రజాప్రతినిధులు నియంత్రించలేని ప్రభుత్వాలు

**- డా. ముచ్చుకోట సురేష్ బాబు, అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

**అనంతపురం – సూర్య వాస్తవం :**

అలిశెట్టి ప్రభాకర్ అన్నట్లు 'దొంగ' సినిమా నిర్మాతలకి వేరే దిక్కేది! సగటు తెలుగు ప్రేక్షకుడి జేబే రోజు దక్కేదీ.

రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తనను బలవంతంగా లొంగదీసుకుని వాడుకు న్నాడని హర్ష వీణ అనే ప్రభుత్వ ఉద్యోగి రోజుకో వీడియో రిలీజ్ చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. టీడీపీకి చెందిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఓ మహిళతో వీడియో కాల్ లో మాట్లాడుతూ ముద్దులు పెడుతున్న దృశ్యాలు గతంలో వైరల్ అయ్యాయి. దీంతో ఆయనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ వీడియో వ్యవహారం తేల్చాలని ఆయన పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. అదే సమయంలో వీడియోలో ఉన్న టీడీపీ మహిళా నేత గుంటుపల్లి వాణి ఓ వీడియో రిలీజ్ చేశారు. తన భర్తతో వీడియో కాల్ మాట్లాడిన వీడియోను డీప్ ఫేక్ చేసి ఎమ్మెల్యేను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇక సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అదుమూలం పై నమోదైన లైంగిక వేధిం పుల కేసులో ఎంఎల్ఏని పార్టీ కార్యక్రమాల నుంచి పక్కకు తప్పించారు ఆముదాలవలస ఎంఎల్ఏ కూన రవి కుమార్ తనను శారీరికంగా లైంగికంగా వేధించాడని స్వయానా బాధితురాలు కేజీబీవీ ప్రిన్సిపాల్ సౌమ్య ఆరోపిస్తే నిజానిజాలు తేల్చాల్సిన ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది. ఇక బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి డ్రగ్స్ కేసులో జైల్లో ఉన్నారు. తాజాగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మొయినాబాద్ ఫామ్ హౌస్ లో డ్రగ్స్ సేవిస్తూ పట్టుబ డ్డాడు. డ్రగ్స్ సేవించినట్లు పాజిటివ్ వచ్చి నట్లు పోలీసు అధికారులు తెలియజేసారు. ఇక టీవీ 5 అధినేత తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు మహిళలతో రంకు భాగోతం వీడియోలో వైరల్ అవుతున్న చర్యలకు ఉపక్రమించని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. లడ్డు కల్తీ పై స్పందించిన సనాతన వాదులు మహిళలపై చిన్నారులపై జరుగుతున్న లైంగిక హింసలపై స్పందన కరువయ్యింది. రాజమండ్రిలో కల్తీ పాలు తాగి 15 మంది మరణించారు. ఇంకా ఐదుగురు వెంటిలేటర్ పై ఉన్నారు. 2024 నుంచి బాణాసంచా పేలుళ్లలో చనిపోయిన వారి సంఖ్య 60, మొన్న వేటపాలెం ఘటన మరువక ముందే నిన్న గోపాలపట్నం లో పేలుడు. ఒక వైపు విద్యార్థులలో మానవ విలువలు సంస్కృతి వారసత్వం ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు చాగంటి లాంటి ఘనాపాటిని సలహాదారులుగా నియమించారు. మరో వైపు ఎర్ర చందనం స్మగ్లింగ్ చేస్తున్న ఒక గజదొంగ కథ ప్రేరణగా తీసిన సినిమాకు 1300 టికెట్టు పెట్టి ప్రేక్షకుల నుంచి డబ్బు వసూలు చేసుకోవడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇస్తున్నారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారికి పారితోషకం ఇస్తున్నారు. అసలే బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్, జూదం, మోసం అమ్మాయిలపై అఘాయిత్యాలు, దొంగ రవాణా, గుడుంబా, గంజాయి, ఎర్ర చందనం స్మగ్లింగ్, వ్యభిచార రాకెట్, దందాలతో పోలీసులు సతమవుతుంటే విశృంకలకత్వాన్ని, హింస, స్మగ్లింగ్, ధూమపానం, మద్యపానం దొంగ పనులు చేసే వారిని హీరోగా తెరకెక్కించి ఏ మాత్రం సెన్సార్ లేకుండా ఎక్కడ తగ్గకుండా "తగ్గేదెలా" జుగుప్సాకరమైన, అస్లీల సన్ని వేశాలను యువత పెడదోవకు ప్రేరేపించే సినిమాలు సెన్సార్ బోర్డు కళ్ళు మూసుకొని సర్టిఫై చేస్తున్నారు, మరోవైపు హిందూ మనోభావాలు లవ్ జిహాద్ అని గగ్గోలు పెట్టే మతతత్వవాదులకు అస్లీలత కనిపించకపోవడం సిగ్గుచేటు. పత్రికలు కూడా సినిమా రివ్యూలలో అస్లీలతను రాయకుండా దర్శకుడిని పొగుడుతూ, సెకండాఫ్‌లోని జాతర ఎపిసోడ్‌లో ఇదిరా పెళ్లం అంటే అనేట్టు చూపించాడు అంటూ పుంఖాను పుంఖాలుగా రాస్తున్నారు. దేశంలో మహిళలపై అకృత్యాలు గతంలో జరిగాయి, ఇప్పుడు అంతకన్నా ఘోరంగా జరుగుతున్నాయి. గత రెండు మూడు సంవత్సరాలుగా మతం పేరుతో, వర్గం పేరుతో మహిళలపై దాడులు హింస అత్యాచారాలు హత్యలు మితిమీరి పోయాయి. మార్పు ఇంటి నుంచి మొదలవ్వాలి. ద్వేషం అసూయ అజ్ఞానం అవిద్య అవివేకం మెండుగా ఉన్న వారు అధికారంలో ఉన్నప్పుడు సమస్యకు పరిష్కారం దొరకదు. నిత్యం ఎక్కడో ఒక చోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి.

ఎన్ని చట్టాలు ఉన్నా, అనేక కారణాలతో తప్పించుకుంటున్నారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించి హత్య చేశారు, బిల్కిస్ బానో గ్యాంగ్ రేప్ చేసిన వారికి క్షమాభిక్ష ప్రకటించారు, దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన రెసిలర్ల పై లైంగిక వేధింపులకు గురిచేసిన వారిని అందలమెక్కించిన ఘనత మనది. 34 మంది కొరియన్లు లైంగికంగా వాడుకున్న బాలేష్ ధన్కర్ ఓవర్సీస్ బీజేపీ అధ్యక్షుడు. మహిళలు స్కర్టులు వేయడంతో అఘాయి త్యాలు జరుగుతున్నాయని ఒక పెద్దాయన అంటారు. సభ్యసమాజం గౌరవించేలా మహిళల వస్త్రధారణ ఉండాలని ఒకాయన అన్నాడు. స్త్రీల పవిత్రతకు శీలాన్ని ముడిపెడుతూ సమాజం ఇచ్చిన ప్రాముఖ్యమే ఇటువంటి దాడులకు, భావజాలానికి కారణం. సాహిత్యంలో, సినిమాల్లో కూడా మహిళల పవిత్రతకు శీలంతో ముడిపెట్టారు. స్త్రీని అణచివేయాలంటే వారి లైంగికత, శరీర భాగాలపై దాడి చేయడమే వారికి సులభంగా దొరికే ఆయుధం. మహిళను ఒక లైంగిక వస్తువుగా, రంగు, అందంతో పోల్చి చూస్తారు. మహిళ అంటే అందం, పురుషుడు అంటే డబ్బు, అధికారానికి ప్రతిబింబంగా చూసినంత వరకు ఈ ధోరణి మారాలి.

ఒకవైపు స్త్రీ దేవత అనే సంస్కృతికి పరిరక్షకులం అని చెప్పుకుంటూ , మరో వైపు స్త్రీని అవమానించడం విరుద్ధ విలువలను ప్రతిబింబిస్తుంది. ఏడాది వయసున్న చిన్నారి నుంచి ముసలి అవ్వ కూడా అత్యాచారం నుంచి తప్పించుకోలేని పరిస్థితి. సినిమాలల్లో సీరియళ్లలో పెడధోరణలు ఎక్కువైపోయాయి. బూతు కంటెంట్ ఉన్న సినిమాలు కాసుల వర్షం కురి పించడం ఎలా ఉన్నా సమాజంపై ప్రభావం చూపుతున్నాయి. మన భాష మన వ్యవహారం చూస్తే కేవలం అనుకరణ తప్ప సంస్కారానికి విలువలకు ఎప్పుడో మడత పెట్టాము. చట్ట సభలు వ్యవస్థల్ని దిశా నిర్దేశం చేస్తాయి, ప్రజా ప్రతినిధులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అసెంబ్లీలో శాసనసభ్యుల చిల్లర చేష్టలు, జిగుప్సాకరమైన పదజాలం, వికృత చేష్టలు, బీజేపీ సభ్యులు నీలి చిత్రాలు తిలకించడం, ఎంపీ ఎమ్మెల్యే లు వివస్త్రుడై సంభాషిస్తున్న విషయాన్ని పదే పదే చూపించడం. కుర్చీలు మడత పెట్టమని ఒక పెద్దాయన మాట్లాడడం, నాల్గవ పెళ్లానిగా రా అని పిలవడం చూస్తుంటే విలువలు నశించిపోతుంది. కారణమేదైనా మనిషి వావి వరసలు పరచిపోతున్నాడు. తప్పెవరిది అని ఒకరినొకరు నిందించుకోవడం కాకుండా, వ్యవస్థ మొత్తంగా ఆలోచించాలి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను కనీసం ఖండించని నాయకులను ఏమనాలి ? చట్ట సభల్లో కి వెళ్తున్న వారి ఆలోచనలు మారాలి. ఒక మహిళ చెప్పే అభిప్రాయాన్ని ఖండించేందుకు ఆమె లైంగికత, లైంగిక సంబంధాలను చర్చలోకి తెస్తున్నారు.